WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, మార్చి 27, 2024 | సంపుటి - 20 | సంచిక 196 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.






02

## డెల్‌లో ఉద్యోగుల తొలగింపు

6000 మందిపై వేటు

# అంగన్వాడీల్లో ఉక్కపోత

- పెరిగిన ఉష్ణోగ్రతలతో చిన్నారులకు ముచ్చెమటలు
- సొంత భవనాల్లో కానరాని కరెంట్ సౌకర్యం
- దశాబ్దాలు గడిచినా పాలకుల కు పట్టని వైనం

**వేసవి ఎండల తీవ్రతతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. క్రమంగా గరిష్ట స్థాయికి చేరుతున్నాయి. ఇళ్లలో కూలర్లు, ఏసీల వినియోగం పెరుగుతుంది. పది పదినిమిషాల కరెంటు లేకుంటే భరించలేని పరిస్థితి నెలకొంది. అలాంటిది అంగన్వాడి కేంద్రాల్లో అసలు విద్యుత్తు సౌకర్యం లేకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించవచ్చు. ఉక్క పోతతో చిన్నారులు, టీచర్లు, ఆయాలు ఇబ్బందులు పడుతున్నారు.**

పెద్దపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్):

రాష్ట్రంలో 149 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 35700 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 12,315 కేంద్రాలు అద్దె ఇళ్లలో కొనసాగుతున్నాయి. మిగతావన్నీ సొంత భవనాలు, ఫ్రీ రెంట్, ప్రభుత్వ పాఠశాలల గదుల్లో నిర్వహిస్తున్నారు. కాగా సొంత భవనాలు ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో సౌకర్యాల కొరత పీడిస్తోంది. భవనాలు నిర్మించి చాలా కాలం గడిచినా ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడం విస్మయం కలిగిస్తోంది.

# ఆర్టీసీలో 3000ఉద్యోగాలు

02




**హైదరాబాద్: ఆర్‌టిసి త్వరలో మరో 200 కొత్త ఆర్‌టిసి బస్సులను ప్రారంభించనుంది. అలగే, లోక్ సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆర్‌టిసిలో 3 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.**

## మభ్యపెట్టి మోసం చేశారు..

ఎండుతున్న వరి పంటకు నీరందించాలని రైతుల ధర్నా

ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరందించాలని ఆగ్రహం 02

మంథని, (నినాదం న్యూస్):



# అడుగంటిన జలాశయాలు



హైదరాబాద్, నినాదం న్యూస్:

మార్చి మాసం లోనే తెలంగాణలో ఉష్ణోగ్రతలు మండు వేసవిని తలపిస్తున్నాయి. సెగల ధాటికి ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వేగంగా తరిగిపోతు న్నాయి. ఉన్న కొద్దిపాటి నీటిపై వేసవి అవసరాల దృష్టా పొదుపు చర్యలు తీసుకుంటుంటే ..మరోవైపు సెగలు చిమ్ముతున్న ఉష్ణోగ్రతల ధాటికి రిజర్వాయర్లలో నీటి అవిరి శాతం పెరుగుతూ వస్తోంది. తెలుగు రాష్ట్రాలకు జీవ నాడులుగా ఉన్న కృష్ణా, గోదావరి ,పెన్నా నదుల పరివాహకంగా ఉన్న 14 ప్రధాన జలాశయాల్లో నీటి నిలువలు రోజురోజుకు తరిగిపోతున్నాయి. ఈ జలాశయాల్లో గరిష్ట స్థాయి నీటినిలువల్లో 70శాతం పైగా ఖాళీ అయ్యాయి. పూర్తి స్థాయి నీటినిలువ సామర్థం 963 టీఎంసీలు కాగా,295టిఎంసీలకు పడిపోయింది.

వివరాలు 2లో..

# తీహార్ జైలుకు కవిత

వచ్చే నెల 9వ తేదీ వరకు

## 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

- ఏప్రిల్ 1న బెయిల్ పిటిషన్‌పై విచారణ
- ఆన్‌లైన్‌లో కవిత తరుపు లాయర్ పిటిషన్
- బెయిల్ ఇవ్వాలన్న ఎమ్మెల్సీ
- ఈడీ వాదనలతో ఏకీభవించిన రౌస్ ఎవెన్యూ కోర్టు



02

లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఏప్రిల్ 9 వరకూ ఆమెకు రిమాండ్ విధించగా.. అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో కస్టడీ ముగియడంతో ఈడీ అధికారులు ఆమెను ఉదయం న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. మళ్లీ తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఈడీ కోరగా అందుకు నిరాకరించిన న్యాయస్థానం కవితకు రిమాండ్ విధించింది. ఇప్పటికే రెండుసార్లు కస్టడీకి ఇచ్చామని.. మరోసారి ఇవ్వలేమని పేర్కొంటూ రిమాండ్ విధించింది.

న్యూఢిల్లీ, మార్చి26(నినాదం న్యూస్):

కవిత బెయిల్ పిటిషన్ పై ఉత్కంఠ కొనసాగుతోంది. తన పిల్లలకు పరీక్షలు ఉన్నందున మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత కోర్టును కోరారు. అయితే, దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈడీ అధికారులు కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని.. పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నట్లు న్యాయస్థానానికి వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1న విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. కవితను మళ్లీ తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ అధికారులు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.

### కడిగిన ముత్యంలా బయటకు వస్తా

**మంగళవారం ఉదయం కోర్టుకు హాజరు పరిచిన క్రమంలో కవిత మీడియాతో మాట్లాడారు. 'నాపై తప్పుడు కేసు పెట్టారు. ఇది మనీ లాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తా. తాత్కాలికంగా నన్ను జైలులో పెట్టొచ్చు. కానీ నా ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీయలేరు. ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి బీజేపీలో చేరాడు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో వ్యక్తి బీజేపీలో చేరారు. మూడో వ్యక్తి రూ.50 కోట్లు బాండ్ల రూపంలో బీజేపీకి ఇచ్చారు.' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, కోర్టుకు వెళ్తున్న సమయంలో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారు.**

## ఫోన్ ట్యాపింగ్‌లో రెండో బాధితున్ని నేనే

రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్:



ఫోన్ ట్యాపింగ్‌పై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో మొదటి బాధితుడు సీఎం రేవంత్ రెడ్డి అయితే.. రెండో వ్యక్తిని తానేనన్నారు రఘునందన్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డ ఇద్దరు మాజీ మంత్రులు సోమవారం సమావేశమయ్యారని, వారు విదేశాలకు పారిపోవడానికి ప్లాన్ చేసుకుంటున్నారని, ఆ ఇద్దరి పాస్ పోర్టులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

తరువాయి 2లో..

## బీఆర్‌ఎస్‌కు మరో షాక్

మైనంపల్లితో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి భేటీ

త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం

హైదరాబాద్:

బీఆర్‌ఎస్ నుంచి వలసలు కంటిన్యూ అవుతన్నాయి. ఇప్పటికే చాలా మంది నేతలు అధికార కాంగ్రెస్, బీజేపీ వైపు వెళ్లిపోయారు.. ఇంకా వెళ్లిపోతున్నారు కూడా. తాజాగా ఈ జాబితాలోకి నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కూడా చేరిపోయారు. మంగళవారం మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావుతో ఆయన భేటీ అయ్యారు. ఆయన నుంచి క్లారిటీ రావడంతో రేపో మాపో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది.

తరువాయి 2లో..

## అమెరికాలో ఘోర ప్రమాదం

నౌక ఢీకొని ఒక్కసారిగా కుప్పకూలిన వంతెన

20 మందికిపైగా గల్లంతు!

బాల్టిమోర్: మంగళవారం తెల్లవారుజామున అగ్రరాజ్యం అమెరికారులో ఘోర ప్రమాదం జరిగింది. ఓ భారీ నౌక ఢీకొనడంతో ఓ బ్రిడ్జ్ కుప్పకూలింది. దీంతో అందరూ చూస్తుండగానే పదల సంఖ్యలో మనుషులు, వాహనాలు నదిలో పడ్డాయి. అయితే ఈ ప్రమాదంలో ఎంత మంది మరణించారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది.

02

## రైతుల కోసం కేసీఆర్ పల్లెబాట



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించే అవకాశం

పంట నష్టం వివరాలను స్వయంగా పర్యవేక్షణ

## తెలంగాణలో నీటి ఎద్దడిపై పొలిటికల్ యుద్ధం

ఇరుపార్టీల మధ్య రాజుకున్న జలజగడం

02

హైదరాబాద్:

నీటి ఎద్దడిపై పొలిటికల్ వార్ కొనసాగుతుంది. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్య విమర్శలు.. ప్రతి విమర్శలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ విధానాల కారణంగానే కరువు ఏర్పడిరదని బిఆర్‌ఎస్ చెబుతుంటే.. లేదు లేదు గత ప్రభుత్వం తప్పిదం కారణంగా ఇప్పుడు కరువును ఎదుర్కొంటున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ రెండు పార్టీలు నీటిపై రాజకీయం చేయడం తగదని బిజెపి నేతలు అంటున్నారు. మొత్తానికి ఇప్పుడు రాజకీయం మొత్తం నీటి చుట్టే తిరుగుతోంది.

# అంగన్వాడీల్లో ఉక్కపోత

**మొదటిపేజీ తరువాయి**

పాలకుల పట్టింపు లేని ధోరణికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో అంగన్వాడి టీచర్లు, సహాయకులు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఉక్కపోతను భరించాల్సి వస్తోంది. ఎండల తీవ్రత పెరిగిన క్రమంలో ముచ్చెమటలు తప్పడం లేదు. అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని టీచర్లు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతోంది. వేసవితో పాటు ఇతర కాలాల్లోనూ ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడల్లా ఇబ్బందులు తప్పడం లేదని అంగన్వాడి టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సౌకర్యాలతో పోలిస్తే అంగన్వాడీ కేంద్రాలకు కనీసం విద్యుత్ సౌకర్యం లేకపోవడం టీచర్లు సహాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎండలు పెరిగే కొద్దీ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల హాజరు శాతం తగ్గే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**ఒంటిపూట నిర్వహణతో కొంత ఉపశమనం**

ఈ ఏడాది పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాలకు ఒంటిపూట నిర్వహించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంగన్వాడి కేంద్రాల పనివేళలుగా నిర్ణయించారు. భానుడి భగభగలు మొదలు కావడంతో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఏప్రిల్, మే మాసాల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఈ ప్రభావం చిన్నారుల హాజరుపై ప్రభావం చూపనుంది. ఒంటిపూట నిర్వహణతో కొంత ఉపశమనమేనని అంగన్వాడి టీచర్లు అంటున్నారు. మరోవైపు వేసవిలోనే గాక మిగతా రోజుల్లోనూ అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం సమస్య గానే ఉంటుంది. ఒకరకంగా చూస్తే అద్దె భవనాలే నయం అనే పరిస్థితి నెలకొన్నది. ఎందుకంటే అద్దె భవనాల్లో విద్యుత్ సౌకర్యం ఉంది.

**కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖపై సమీక్ష నిర్వహించి అంగన్వాడి కేంద్రాల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న సరుకులు దుర్వినియోగం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న 12,315 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానం అమలుపై దృష్టి సారించాలన్నారు. కాగా అంగన్వాడి భవనాల్లో విద్యుత్ సౌకర్యం కల్పనపై ప్రభుత్వం చొరవ చూపాలని అంగన్వాడీ టీచర్లు కోరుతున్నారు. ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# డెల్ లో భారీగా ఉద్యోగుల తొలగింపు

న్యూఢిల్లీ: టెక్ దిగ్గజాలు లేఆఫ్స్ ను కొనసాగిస్తూనే ఉన్నాయి. ఓవైపు ఉద్యోగుల సంఖ్యను కుదిస్తూనే హైరింగ్‌ను కూడా పరిమితంగా చేపడుతున్నట్టు డెల్ తెలిపింది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా డెల్ 6000 మంది ఉద్యోగులపై వేటు వేసింది. గత రెండేండ్లుగా తన కంప్యూటర్లను ఎక్కువ మంది ప్రజలు కొనుగోలు చేయకపోవడంతో ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నట్టు డెల్ తెలిపింది. అమ్మకాలు పడిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టిన క్రమంలో ఉద్యోగులపై వేటు వేయక తప్పలేదని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. ఇక పీసీలతో పాటు క్లైంట్స్ సొల్యూషన్స్ గ్రూప్ నుంచి ఏడాది మొత్తానికి రాబడి పెరుగుతుందని డెల్ అంచనా వేస్తోంది. అయితే ఏడాది చివరి మూడు నెలల్లో ఈ రంగం నుంచి రాబడి 12 శాతం పడిపోయింది. రాబోయే రోజుల్లో కొంత గడ్డు పరిస్థితులు ఎదురైనా తమ ప్రోడక్ట్స్ కు మెరుగైన డిమాండ్ ఉంటుందని డెల్ అంచనా వేస్తోంది. కాగా ఉద్యోగులకు డెల్ ఇటీవల చేసిన హెచ్చరికలకు టెకీల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఇప్పటికీ ఇంటి నుంచి పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ల విషయంలో పరిగణనలోకి తీసుకోబోమని డెల్ స్పష్టం చేసింది. ఉద్యోగులు తిరిగి కార్యాలయాల నుంచి పని చేయడం ప్రారంభించాలని డెల్ కోరింది.

# మభ్యపెట్టి మోసం చేశారు..


**మంథని, మార్చి26 (నినాదం న్యూస్):**

యాసంగి వరి పంటకు నీళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. కంకి దశలో ఉండి ఎండుతున్న తమ వరి పంటకు నీరందించాలని, చివరి ఆయకట్టుకు సాగునీరందడం లేదని రైతులు గోదావరిఖని–మంథని ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేసిన సంఘటన మంథనిలో మంగళవారం చోటు చేసుకుంది. పట్టణంలోని పోచమ్మవాడ, మల్లేపల్లికి చెందిన రైతులు తమ పంట పొలాలు సాగునీరు అందక ఎండి పోతున్నాయంటూ ఆవేదనతో మంథని–గోదావరిఖని ప్రధాన రహదారిపై ట్రాక్టర్, ఆటోలు, బైక్‌లను అడ్డుగా పెట్టి పురుగుల మందు డబ్బాలు, ఎండిన వరి పైర్లను పట్టుకొని బైఠాయించి ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ.. కన్నాల ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా మంథని, అంగులూరు, మల్లేపల్లి, నాగారం, విలోచవరం గ్రామ శివారుల్లో పంట పొలాలకు సాగునీరు వచ్చేదన్నారు. ఎస్ఆర్ఎస్పీ, గుండారం ద్వారా సైతం పంటలకు సరిపడా సాగునీరు వచ్చేదన్నారు. కన్నాల ప్రాజెక్టు కాలువల వెంట రైతులు మోటార్లు పెట్టడంతో తమ పంటలు సాగునీరు అందక పూర్తిగా ఎండి పోతున్నాయన్నారు. ఇటు కన్నాల ప్రాజెక్టు నీరు అందక, అటు ఎస్ఆర్ఎస్పీ, గుండారం నీరు రాక మా పంటలు పూర్తిగా ఎండి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులపై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా రైతులు ,పోలీసుల తో వాదించడం గమనార్హం. విషయాన్ని తెలుసుకున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటకృష్ణలు ధర్నా వద్దకు చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినలేదు. అధికారులు వచ్చి తమకు హామి ఇచ్చే వరకు ధర్నా విరమించమని చెప్పడంతో ధర్నా వద్దకు ఇరిగేషన్ శాఖ ఈఈ బలరామయ్య వచ్చి రైతుల తో ప్రత్యేకంగా మాట్లాడారు. కన్నాల ప్రాజెక్టు నుంచి వచ్చే కాలువకు రైతులకు మోటార్లు పెడుతున్న విషయం తమ దృష్టికి రాలేదని, వెంటనే మోటార్లు తొలగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో రైతులు ధర్నా విరమింప చేశారు.

# తీహార్ జైలుకు కవిత

**మొదటిపేజీ తరువాయి**

'కవిత సమాజంలో చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే అవకాశం ఉంది. దీని వల్ల దర్యాప్తునకు తీవ్ర విఘాతం కలుగుతుంది. లిక్కర్ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కవిత పాత్రకు సంబంధించి లోతైన దర్యాప్తు చేస్తున్నాం. ఆర్థిక నేరాల దర్యాప్తు చాలా కఠినమైనది. పథకం ప్రకారమే ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. కవితను జ్యుడీషియల్ కస్టడీకి పంపాలి.' అని ఈడీ కోర్టుకు తెలిపింది. అయితే, ఇప్పటికే రెండుసార్లు కవితను కస్టడీకి ఇచ్చామని.. మరోసారి కుదరదని కోర్టు స్పష్టం చేసింది. కవితకు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది.



# తెలంగాణలో నీటి ఎద్దడిపై పొలిటికల్ యుద్ధం

**మొదటిపేజీ తరువాయి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రధాన ప్రాజెక్ట్ నీటి మట్టం తగ్గడంతో నీటి ఎద్దడి మొదలైంది. అంతేకాకుండా పలు ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో అన్నదాతలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రధాన నీటి ప్రాజెక్టు అయిన లోయర్ మానేరు డ్యామ్?లో నీటి మట్టం గణనీయంగా తగ్గుతుంది. దీంతో దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేయడం కష్టంగా మారింది. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో వరి పంట కోత దశలో ఉంది. ఇదే సమయంలో తీవ్రమైన ఎండలు కొనసాగుతున్నాయి. దీంతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. పంటను కాపాడుకోలేకపోతున్నారు రైతులు. ప్రాజెక్టుల్లో నీటి శాతం తగ్గడానికి కారణం.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దీనికి గులాబీ నేతలు కౌంటర్?గా కాంగ్రెస్ విధానాలతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం నీటి సమస్యకు కారణం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోతలు చేయడం లేదని అంటున్నారు. ఇలా ఈ రెండు పార్టీల నేతలు నీటి పైన విమర్శలు చేసుకుంటున్నారు. బిజెపి మాత్రం.. నీటి విషయంలో రాజకీయం చేయవద్దని.. పంటలను కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అంటున్నారు. లోయర్ మానేరు డ్యామ్ కెపాసిటీ 24 టీఎంసీలు ప్రస్తుతం 5 టీఎంసీ నీరు మాత్రమే ఉంది. ఇప్పటికే తాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. కరీంనగర్?లో రెండు రోజులకు ఒక్కసారి నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. ప్రస్తుతం ఎల్ఎండీ నుంచి కాకతీయ కెనాల్ ద్వారా 3200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మిడ్ మానేరు నుంచి లోయర్ మారేరు డ్యామ్?కు కేవలం 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో రెండు టీఎంసీల నీరు తగ్గితే మట్టి నీరు వచ్చే అవకాశం ఉంది. %ూఎస% ప్రాజెక్ట్ చూస్తే బాధనిపిస్తుందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అంటున్నారు. మార్చి చివరి వారంలోనే డెడ్ స్టోరేజ్?కి చేరుకుందని చెబుతున్నారు. ప్రభుత్వ వైఖరి కారణంగా నీటి సమస్య ఏర్పడిరదంటున్నారు. కరీంనగర్?లో ఇప్పుడు తాగు నీటి కష్టాలు మొదలయ్యాయని నగర మేయర్ సునీల్ రావు చెబుతున్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి 5 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు.

# ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నాలు

## అభివృద్ధి మంత్రంగా పథకాలకు పెద్దపీట

హైదరాబాద్ :

మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. ఎవరు ఉన్నా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమథనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. కానీ ఇప్పుడు తెలంగాణలో వాస్తవాలకు దగ్గరగా లెక్కలు వేశారు. మనగురించి బడ్జెట్‌లో చర్చించారన్న భరోసా ఆయా వర్గాలకు కలిగింది. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. కోట్లాది శ్రమజీవులు స్వాభిమానంతో జీవించాలనే, సాధికారత సాధించాలనే తెలంగాణలో సిఎం కేసీఆర్ ఆకాంక్షను బడ్జెట్ ప్రతిబింబిస్తున్నది. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి ఇంతటి బృహత్ ప్రయత్నం సాగడం స్వాగతించాలి. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీయ విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగు రీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది.

# తెలంగాణలో ముదిరిన ఎండలు.. ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఎండలు ముదురుతున్నాయి. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు నిప్పులు చిమ్ముతున్నాయి. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా రికార్డవుతున్నాయి. రాగల ఐదు రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. ఉదయం వేళల్లో పొగమంచు వాతావరణం నెలకునే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 37, కనిష్టంగా 24డిగ్రీలు నమోదయ్యే అవకాశాలున్నాయి. తరువాత 48గంటల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38డిగ్రీలకు పెరిగే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. రాష్ట్రంలో కూడా సగటు ఉష్ణోగ్రతలు గరిష్టంగా 38నుంచి 41డిగ్రీలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది.

# ఎనిమిది సీట్ల ఆశావహుల్లో టెన్షన్..టెన్షన్

హైదరాబాద్: రాష్ట్రంలో మిగిలిన ఎనిమిది లోక్‌సభ స్థానాల ఎంపికపై సిఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు చేస్తున్నారు. ఆశావహులను బుజ్జగించేందుకు ఆయన తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. నాయకుల్లో ఏకాభిప్రాయాన్ని తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ కూడా ప్రయత్నిస్తున్నారు. అయితే ఈనెల 27వ తేదీ లేదా 28వ తేదీన మూడో జాబితాలో మిగిలిన 8 మంది అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో అసమ్మతి తలెత్తకుండా ఏఐసిసి నాయకులు పక్కా వ్యూహంతో ముందుకెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఏఐసిసి నాయకులు రంగంలోకి దిగినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆశావహులను బుజ్జగించే పనిలో ఉన్నట్టుగా సమాచారం. అంతా సద్దుమణిగాక 8 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అయితే ఈనెల 27వ తేదీన జరిగే సీఈసి ( కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ) సమావేశంలో అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాలు వెల్లడిరచాయి. 17 ఎంపి నియోజకవర్గాలకు గాను ఇప్పటికే రెండు విడతల్లో 9 మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మరో ఎనిమిది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అయితే ఈ ఎనిమిది నియోజకవర్గాల్లో ఆశావహులు అధికంగా ఉండడం, వాటికి సంబంధించిన సర్వేల నివేదికలను సునీల్ కనుగోలు బృందం ఏఐసిసికి అందించినట్లుగా తెలిసింది. ఇప్పటివరకు 9 సీట్లకు అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించగా అందులో సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, చెవేళ్ల నుంచి రంజిత్ రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి, పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ, నల్లగొండ రఘువీర్ రెడ్డి, మహబూబ్ నగర్ వంశీ చందర్ రెడ్డి, జహీరాబాద్ సురేష్ షెట్కార్, మహబూబాబాద్ బలరాం నాయక్‌లను అభ్యర్థులను ప్రకటించగా ఇందులో మూడు సీట్లు కొత్తగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కేటాయించింది. ఇక ప్రకటించని స్థానాల్లో భువనగిరి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం నియోజకవర్గాలు ఉండగా ఆయా నియోజకవర్గాల్లో సీట్ల కోసం ఆశావహులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని నియోజకవర్గాల అభ్యర్థులపై ఏకాభిప్రాయం వచ్చినా స్థానిక నాయకత్వం నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లుగా తెలుస్తోంది. కాగా, ఆదిలాబాద్ టికెట్ ను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించిన వారికే ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నియోజకవర్గానికి సుప్రీంకోర్టు న్యాయవాది షహనాజ్‌ను ప్రకటిస్తారని భావించినా ప్రస్తుతం ఆ పేరు ఆగిపోయినట్టుగా తెలుస్తోంది. హైదరాబాద్, ఆదిలాబాద్ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానం ఒక నిర్ణయానికి రాలేకపోతున్నట్టుగా సమాచారం. భువనగిరి నుంచి చామల కిరణ్‌రెడ్డి అభ్యర్థిత్వంపై కోమటిరెడ్డి సోదరులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని సమాచారం. వరంగల్ టికెట్ కోసం దమ్మాటి సాంబయ్యతో పాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పసునూరి దయాకర్ పోటీ పడుతున్నారు. కరీంనగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆయనకంటే బలమైన అభ్యర్థి కోసం రాష్ట్ర నాయకత్వం అన్వేషిస్తున్నట్లు సమాచారం. నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నప్పటికీ స్థానికంగా అభ్యంతరాలు వస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని సునీల్‌రెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ ప్రొడ్యూసర్ దిల్ రాజు పేరు లేదా ఆయన అన్న నర్సింహారెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లుగా సమాచారం. మెదక్ నుంచి నీలం మధు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ, ఆయన అభ్యర్థిత్వతంపై స్థానికంగా వ్యతిరేకత వస్తున్నట్టుగా తెలిసింది. అయితే మెదక్ సీటున మైనంపల్లి హన్మంతరావు, సినీ నటి విజయశాంతిలు కూడా పోటీ పడుతున్నట్టుగా తెలిసింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికపై రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ స్థానిక నాయకుల అభిప్రాయాలను సైతం సేకరించింది. చివరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డికి టికెట్ దక్కే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

# ఆర్టీసీలో 3000ఉద్యోగాలు

**మొదటిపేజీ తరువాయి**

జహీరాబాద్ పర్యటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అవినీతి పునాదులపై నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన 100 రోజుల్లోనే కుప్పకూలిపోతుందని ఆయన విమర్శించారు. తెలంగాణలో నియంతృత్వానికి వ్యతిరేకం గా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలు, కులాలను గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి త అరెస్ట్ బిఆర్ఎస్, బిజెపిల రాజకీయ ఎత్తుగడేనని ఆ యన ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో రెండో బాధితున్ని నేనే

# ఫోన్ ట్యాపింగ్‌లో రెండో బాధితున్ని నేనే

**మొదటిపేజీ తరువాయి**

హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్, నవీన్ రావులను అరెస్ట్ చేయాలన్నారు. బీఎల్ సంతోష్ ను ఈ కేసులో అనవసరంగా ఇరికించారన్నారు రఘునందన్ రావు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్‌పై న్యాయ విచారణకు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పోలీసులు మాఫియాగా ఏర్పడి ట్యాప్ చేశారన్నారు. బీజేపీ ఆఫీస్ సిబ్బంది నుంచి అగ్రనేతల వరకు ట్యాపింగ్ జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. పౌరుల హక్కులు భంగం కలిగేలా గత ప్రభుత్వ హయాంలో అధికారులు ప్రవర్తించారని తెలిపారు.అనుమతి లేకుండా ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. బ్లాక్ మెయిల్ చేసి కోట్లు వసూళ్లు చేశారని స్పష్టం చేశారు. నారాయణగూడ బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసి వస్తుంటే, ఫోన్ ట్యాప్ చేసి మరీ తమ పార్టీ క్లర్క్‌లను పట్టుకున్నారని తెలిపారు. కేసిఆర్ నేర సామ్రాజ్యంపై సమగ్ర విచారణ చేపట్టాలి ఆయన డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

**మొదటిపేజీ తరువాయి**

మదన్‌రెడ్డి పార్టీ మారడం వెనుక కారణాలు చాలానే ఉన్నాయని ఆయన వర్గీయులు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెదక్ ఎంపీ సీటు ఇస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చిందట. ఇటీవల వెల్లడిరచిన జాబితాలో ఆయనకు కాకుండా వెంకట్రామిరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఈ కారణంగానే ఆయన కారు నుంచి దిగిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి. తన అనుచరులతో మంతనాలు కూడా సాగించారని, ఇప్పుడున్న పరిస్థితుల్లో కేడర్ నిలబడాలంటే పార్టీ మారడడమే బెటరని సంకేతాలిచ్చినట్టు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందే మదన్‌రెడ్డి పార్టీ మారాలని భావించారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా రెండుసార్లు గెలుపొందారు మదన్‌రెడ్డి. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావించారు. కాకపోతే ప్రస్తుతం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి రూపంలో ఆయనకు చుక్కెదురైంది. అప్పట్లో సునీతకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో ఆయన కినుక వహించారు. కొద్ది రోజులపాటు ఆయన ఎవరితో మాట్లాడలేదు, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. ఈలోగా బీఆర్ఎస్‌కు చెందిన నేతలు ఆయనతో మంతనాలు సాగించడంతో కాస్త మెత్తబడ్డారు. తాజా పరిణామాలతో పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# రైతన్నల కోసం కేసీఆర్ పల్లెబాట

హైదరాబాద్ :

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వారం రోజులుగా ఎండిన పంటపొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికను అధినేతకు అంద జేయడంతో పాటు.. స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించాలని అభ్యర్థించారు. అందుకు అనుగుణంగా స్పందించిన కేసీఆర్ తనను కలిసిన కంచర్ల బ్రదర్స్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నల్లగొండ మండలం ముషంపల్లితో పాటు ఆలేరు నియోజకవర్గ పరిధిలో పర్యటించాలని కేసీఆర్ నిర్ణయించారు.10 ఏండ్లుగా ఎండిపోని పంట పొలాలు ఈ సారి ఎందుకు ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ పరిస్థితిని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వివరిస్తుంటే తట్టుకోలేక పోయిన కేసీఆర్ తక్షణమే తానే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని, ఎండిన పొలాలను పరిశీలిస్తానని జగదీష్ రెడ్డితో మాట్లాడి రూట్ మ్యాప్ తయారు చేయాలని చెప్పినట్టు తెలుస్తోంది. అత్యధికంగా బోర్లు వేసి నష్టపోయిన నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామం నుంచే ఈ పరిశీలన మొదలుపెట్టేలా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాన్ని రూపొందిస్తోంది.

## తలసేమియా చిన్నారుల కోసం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో రక్తదాన శిబిరం



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 26 (నినాదం న్యూస్):** రక్తదానం చేయడం ఒక సామజిక సేవాకార్యక్రమంగా భావించి రక్తదానానికి యువతీ,యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, ఉపకులపతి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, హనుమకొండ లో ఎన్ ఎస్ ఎస్ విభాగం అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి తాటికొండ రమేష్ ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా ఉపకులపతి తాటికొండ రమేష్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి, పాలకవర్గం మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామజిక సేవాకార్యక్రమంగా భావించి రక్తదానానికి యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు.ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేయడం గొప్ప విషయం అన్నారు.తలసేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయమని, పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. ప్రిన్సిపాల్‌కు పాలకవర్గం తరుపున కృత్జ్ఞతలు తెలియచేసినారు.వేసవి కాలంలో రక్తదాతలు ముందుకు రావాలని కోరారు.ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఈ రక్త శిబిరంలో పాల్గొనడం గొప్పగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, యూనివర్సిటీ ఎన్ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనుకయ్య, డాక్టర్ చ%శీ%దులాల్, లైఫ్ మెంబెర్ డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ శేషు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కోదాడ కోర్టులో విద్యుత్ ఘాతం



**కోదాడ,మార్చి 26 (నినాదం న్యూస్):** పట్టణంలోని కోర్టులో మంగళవారం విద్యుత్ ఘాతం జరిగి అగ్నిప్రమాద సంభవించింది. దీంతో కోర్టు వెలుపలగల బీరువాలోని ట్రై పూర్తిగా దగ్ధమైంది. ఈ ట్రైలర్ కోర్టుకు సంబంధించిన వివిధ పత్రాలు ఉన్నాయి. విద్యుత్తు బోర్డులో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా బోర్డుకు అనుకునే బీరువా ఉండడంతో , బీరువాకు మంట అంటుకొని, లోపల ఉన్న ట్రై పూర్తిగా కాలింది. ప్రమాదం జరిగిన తీరు ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాం సుందర్, పట్టణ సిఐ రాము పరిశీలించారు. మూడు రోజులు కోర్టు సెలవులు కావడంతో కోర్టు సిబ్బంది మంగళవారం గమనించారు. అంతేకాకుండా బార్ కౌన్సిల్ ఎన్నికలు జరుగుతుండడంతో అటువైపు పరిశీలించకపోవడంతో ఇలా జరిగి ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మండల ఉపాధ్యక్ష ఎన్నిక వాయిదా

- కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా వేసిన ఆర్డీవో
- నేడు ఎన్నిక నిర్వహిస్తామని తెలిపిన ఆర్డీవో
- వైస్ ఎంపీపీ కోసం పోటీపడుతున్న ముగ్గురు ఎంపీటీసీలు..?
- కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారిన ఎన్నిక



**కోదాడ,మార్చి 26 (నినాదం న్యూస్):** కోదాడ మండల ఉపాధ్యక్ష (వైస్ ఎంపీపీ) ఎన్నిక వాయిదా పడింది. మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాటు చేశారు. ఎన్నికకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఆర్డీవో సూర్య నారాయణ వ్యవహరించారు. ఉదయం 11:30 నిమిషాల వరకు ఎంపీటీసీలు ఎవరు రాకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వాయిదా వేశారు. తిరిగి మరల ఎన్నిక నేడు జరగనున్నట్లుగా తెలిపారు ఇదిలా ఉండగా వైస్ ఎంపీపీ పదవ కోసం ముగ్గురు పోటీపడుతున్నట్లు సమాచారం. వీరిలో తొగర్రాయి ఎంపీటీసీ లిక్కి గురవమ్మ, చిమిర్యాల ఎంపీటీసీ కలకొండ సౌజన్య, నల్లబండగూడెం ఎంపీటీసీ యరమాల క్రాంతి పోటి పడుతున్నట్టు తెలుస్తుంది. మండల పరిధిలో ప్రస్తుతం 9 మంది ఎంపీటీసీలు ఉన్నారు. వీరిలో ముగ్గురు వైస్ ఎంపీపీ పదవి కోసం పోటీపడుతున్నారు. పదవి తమదంటే తాము అంటూ ఎవరికి వారు అంచనా వేసుకుంటున్నారు. ఆ ముగ్గురిలో ఇద్దరు టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి రావాలి అనుకునే వాళ్ళు. వారు ఎంపీపీ ఎన్నికలు కీలకపాత్ర పోషించారు. కాగా మా ఇద్దరిలో ఎవరికి అయినా వైస్ ఎంపీపీ పదవి ఇస్తారని ఆశతో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదని పోటీలో ఉన్న ఇరువురు ఎంపీటీసీలు ఒకింత అసహనంగా ఉన్నట్లు సమాచారం. ఎంపీపీ విషయంలో అధికార పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపినప్పటికీ, గడచిన మూడు నెలలుగా అధికారికంగా పార్టీలో చేర్చుకోకుండా కాలయాపన చేయడంతో అసహనానికి గురై, ఈ వైసీపీ ఎంపీపీ ఎన్నికలో పోటీలో నిలబడుతున్నట్లుగా తెలుస్తుంది. పోటీలో ఉండేది ఉండేదని వెనక్కి అసలు తగ్గేదే లేదని వారు పేర్కొంటున్నారు. ఎంపీపీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసినా, వైస్ ఎంపీపీ ఎన్నిక మాత్రం కాంగ్రెస్ పార్టీకి కొంచెం తలనొప్పిగానే మారింది...



## పోలీస్ స్టేషన్‌లో పూజలందుకున్న నారసింహుడు

- దక్షిణ దిగ్యాత్రలో సంప్రదాయ పద్దతిలో స్వామిని ఎదుర్కొన్న పోలీసులు
- బ్రహ్మ పుష్కరిణిలో శ్రీ వేంకటేశ్వర స్వామి తెప్పోత్సవ డోలోత్సవ సేవ





**ధర్మపురి, (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసా గుతున్నాయి. మంగళ వారం సాయంత్రం బ్రహ్మ పుష్కరిణి లో శ్రీ లక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి కి తెప్పోత్సవ డోలోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ధర్మపురి బ్రహ్మోత్సవాలలో దక్షిణ దిగ్యాత్ర పేరిట శ్రీ యోగానంద, ఉగ్ర లక్ష్మీ నరసింహస్వామి స్థానిక రక్షకభట నిలయంను (పోలీస్ స్టేషన్) పరిశీలించి పోలీసులతో ప్రత్యేక పూజలు అందుకోవడం ధర్మపురిలో దశాబ్దాలుగా వస్తున్న ఆచారం. దీనిలో భాగంగా జగిత్యాల డీఎస్పీ , స్థానిక సీఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్ లతో పాటు సర్కిల్ పరిధి లోని బుగ్గారం, పెగడపల్లి గొల్లపల్లి ఎస్ఐ లు సంప్రదాయ దుస్తులు ధరించి మేళతాలాల మధ్య స్వామి సేవ ను దేవస్థానం ముందు నుండి స్వయంగా భుజాలపై ఎత్తుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ లోపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుష్పవేదిక పై స్వామిని ఆశీనుల చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దక్షిణ దిగ్ యాత్ర లో స్వామి పోలీస్ స్టేషన్ కు వెళ్లి పూజలు అందుకోవడంను ఈ ప్రాంత ప్రజలు పోలీస్ స్టేషన్ ను స్వామి తనిఖీ చేసినట్లుగా భావిస్తారు. పోలీస్ స్టేషన్ లోని ఆయుధాలకు పూజతో పాటు, పలు రికార్డులను స్వామి పూజలో ఉంచడం అనాదిగా ఆచారంగా వస్తుంది. పోలీస్ స్టేషన్‌కు వెళ్లే దారిపొడవునా మహిళలు స్వామికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. పూజానంతరం భక్తులకు పోలీసులు ప్రసాద వితరణ చేసారు .

## రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్

- ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే ప్రజా ఉద్యమానికి సిద్ధం
- రైతులు సచ్చిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, మార్చి 26(నినాదం న్యూస్):** రైతుల బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ,యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మేడిగడ్డ వద్ద గోదావరి నదిలో రోజుకు 5000ల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోయి సముద్రంలో కలుస్తున్న కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గములోని ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో ఎండిన వరి పొలాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అరచేతిలో వైకుంఠం చూపిందని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ మూడు పిల్లర్లు కుంగితే దానిని సాకుగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి , సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఎకరాకు 25వేల పంట నష్ట పరిహారం అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ బిల్లవేని పర్శరాం, మాజీ ఏఎంసీ చైర్మన్ వేణురావు, అనంతగిరి ఎంపీటీసీ పర్శరాం, గుండ ముత్తయ్య,కెవిఎన్ రెడ్డి, గాదె కనకయ్య, బిల్లవేని చంద్రయ్య, కొమ్ము కనకయ్య, ఏనుగుల పర్శరాం, ఏనుగుల బుచ్చిరెడ్డి, కూస నరేష్, బిల్లవేని సాయి, ఆరే కొమురయ్య, జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్ గౌడ్, సంతోష్ రెడ్డి, ఆళ్వాల రాజేశం, రమేశ్,ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ పోరాటం

**కొరివి అరుణ్ కుమార్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు**



**కరీంనగర్, మార్చి 26(నినాదం న్యూస్):** గత బారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజునుండే దళితులను మోసం చేస్తూ వచ్చిందని తద్వారా దళితుల అస్తిత్వం ప్రశ్నార్ధకంగా మారిందని కరీం నగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ముఖ్య మంత్రి, దళితులకు మూడెకరాల భూమి నినాదంతో గతంలో అధికా రం చేజిక్కించుకున్న కేసీఆర్ దళితులను మోసం చేసి కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములలో పల్లెవ నాలు స్మశానవాటికలు నిర్మించడమే కాకుండా ధరణి పేరుతో దళితు లకు చెందిన వందల ఎకరాల అసైన్డ్ భూములను పెత్తందారుల పేరు మీద చట్ట విరుద్ధంగా మార్పిడి చేశారని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అసైన్డ్ భూములకు ఒక కమిటీని వేసి అన్యాక్రాంతమైన దళితుల అసైన్డ్ భూములను గుర్తించాలని, దీనిలో భాగస్వాములైన అధికారులను వెంటనే విధులనుంచి తొలగించాలని అదేవిధంగా పెత్తందారుల చేతుల్లో ఉన్న భూములు తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన దళితులకు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే దళితుల అసైన్డ్ భూములకు సంబంధించిన వివరా లతో సమగ్ర నివేదిక తయారు చేస్తున్నామని త్వరలోనే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని ఆ నివేదిక సమర్పించి వారి సహకారంతో దళితులకు న్యాయం తప్పనిసరిగా చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## వేరే పెళ్లిని జీర్ణించుకోలేకనే హత్య చేశాడు..!

- వివాహిత హత్యకేసులో మాజీ భర్త అరెస్ట్



**మల్యాల, మార్చి 26(నినాదం న్యూస్):** వేరే పెళ్లిని జీర్ణించుకోలేకనే కరిపే అంజలి (22) అనే వివాహితను తన మాజీ భర్త గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన కొల్లూరి నరేష్ హత్య చేసినట్లు మల్యాల సీఐ నీలం రవి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన సీఐ నిందితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం హత్య వివరాలు వెల్లడించారు. జగిత్యాలలోని ఓ వాటర్ ప్లాంట్ లో నిందితుడు కొల్లూరి నరేష్ పనిచేసే సమయంలో మృతురాలు కరిపే అంజలితో పరిచయ%శీ% ఏర్పడి%శీ%ది. 2020 లో పెళ్లి చేసుకున్న వారికి రెండేళ్ల వరకు కూడా పిల్లలు కలగకపోవడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. అయినప్పటికీ నిందితుడు అంజలిని మర్చిపోలేక తరచుగా ఫోన్ చేస్తూ వేధించేవాడు. ఈ క్రమంలో అంజలి యాదాద్రి జిల్లా, గుండాల మండలం మోసం పల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి ని రెండో వివాహం చేసుకుంటుంది. అయితే రెండో వివాహాన్ని జీర్ణించుకోలేని నిందితుడు అంజలి తనను మోసం చేసిందని భావించి ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. అంజలికి ఫోన్ చేసి మాయమాటలు చెప్పి జగిత్యాలకు రమ్మని చెప్పగా నిందితుడి మాటలు నమ్మి ఈ నెల 17 న రాత్రి జగిత్యాలకు వస్తుంది. నిందితుడు అనుకున్న పథకం ప్రకారం %ూ 21 దీ% 0351 స్కూటీపై అంజలిని ఎక్కించుకొని మాట్లాడుకుందాం అంటూ గొల్లపల్లి, రాఘవపట్నం మీదుగా మల్యాల మండలం మ్యాడంపల్లి శివారుకు తీసుకువస్తాడు. రాత్రి 9.30 సమయంలో అక్కడ ఎవ్వరూ లేనిది గమనించి, అంజలిని కొట్టి గొంతు నులుమి చంపేస్తాడు. తర్వాత మృతదేహాన్ని రోడ్డు పక్కన గల కందకంలో పడేసి, ఇంటికి వెళ్తాడు. మరునాడు మృతదేహం ఉందన్న సమాచారం మేరకు అక్కడికి చేరుకొని, విచారణ చేపట్టినట్లు సీఐ వివరించారు. నిందితుడు పోలీసులకు దొరక్కుండా హైదరాబాద్ పారిపోదామని నిర్ణయించుకొని స్కూటీపై వెళ్తుండగా కొండగట్టు బస్టాండ్ వద్దకు చేరుకోగానే వాహనాలు తనిఖీ లో ఉన్న తమ పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో డీఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు తనతో పాటు ఇద్దరు ఎస్ఐలు అబ్దుల్ రహీం, కుమారస్వామిలు రెండు బృందాలుగా ఏర్పడి కేసును చేదించినట్లు సీఐ చెప్పారు. నిందితుడు ఉపయోగించిన స్కూటీ, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## రక్త చరిత్ర సృష్టిస్తున్న విలాసాగర్ గ్రామం

- ఒకప్పుడు ప్రశాంతతకు మారుపేరు నేడు వరస గొడవలు
- మద్యం మత్తులో విచక్షణ కోల్పోతున్న యువకుల
- రోజుకో ఘటనతో పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కుతున్న గ్రామస్తులు
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో గ్రామస్తులు




**జమ్మికుంట, మార్చి 26 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నేడు రక్త చరిత్రను సృష్టిస్తుంది. మండలంలోని మానేరు పరివాహక ప్రాంతమైన విలాసాగర్ గ్రామం ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో ప్రశాంతమైన వాతావరణం లో గ్రామం మొత్తం ఏకతాటిపై ఉంటూ వారి సమస్యలను గ్రామ నడిబొడ్డున పరిష్కరించుకొని ప్రశాంతంగా జీవించేవారు. చిన్న పెద్ద అనే మర్యాదతో అందరూ ఒక కుటుంబంలో కలిసిమెలిసి ఉంటూ మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలిచిన గ్రామం విలాసాగర్. కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఎప్పుడు ఏం జరుగుతుందో ఏ క్షణాన ఏం వార్త వినాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అప్పటి తరం మనసులు ఏకతాటిపై ఉంటూ ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరు కలిసిమెలిసి ఆ సమస్యను పరిష్కరించుకునేవారు. కానీ మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుక రవాణా మొదలైనప్పటినుండి గ్రామంలో రోజురోజుకు నేర ప్రవృత్తి పెరిగిపోతుంది. ఒకప్పుడు గ్రామంలో రెండు ఇసుక ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి అవే ట్రాక్టర్లు గ్రామస్తులకు వ్యవసాయ పనులు చేస్తూ ఖాళీ సమయం దొరికినప్పుడు జమ్మికుంటకు ఇసుకను తీసుకోవచ్చు పోసేవారు. కానీ నేడు గ్రామంలో సుమారు 100 ట్రాక్టర్లు ఉన్నవి అంటే దీనిని బట్టి కేవలం ఇసుక రవాణా కొరకే ప్రతి ఇంటికి ఒక ట్రాక్టర్ ను కొనుగోలు చేసి ఇసుక రవాణా చేస్తూ యువకులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా విస్తరించుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇసుక అక్రమ రవాణా తో అధికంగా డబ్బులు రావడం దానితో కొంతమంది యువత జల్సాలకు అలవాటు పడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ గ్రామస్తులను తల్లిదండ్రులను కూడా లెక్కచేయకుండా చెలరేగిపోతున్నారు. దీనికి తోడు రాజకీయంగా వర్గాలుగా ఏర్పడి చిన్న చిన్న ఘర్షణలకు సైతం పెద్దవిగా చేసుకొని హత్యలు చేసే స్థాయి వరకు వెళ్లడం తో పాటు ప్రతి చిన్న విషయానికి రక్తాలు కారే విధంగా కొట్టుకోవడం తరచూ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసుకోవడం జరుగుతుంది. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈ గ్రామంలో పోలీసులంటే కూడా భయం లేకుండా వారికి ఎదురు తిరుగుతూ తమ ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ప్రయత్నించగా పోలీసులు సైతం వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుంది. అయినప్పటికీ గ్రామస్తుల్లో మార్పు రావడం లేదు కేసులకు భయపడడం లేదు దీనికి కారణం ఏమిటి తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం పోలీసులంటే భయం లేకపోవడం అక్రమ ఇసుక రవాణాకు అంతులేకుండా పోవడం విచ్చలవిడిగా డబ్బులు యువత చేతుల్లో ఉండడం దీనికి ప్రధాన కారణం. ఫ్రెండ్లీ పోలీస్ పక్కన పెట్టి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే తప్ప గ్రామస్తులలో మార్పు రాదు. దానికి తోడు అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే రాబోయే రోజుల్లో విలాసాగర్ గ్రామం మరో రక్త చరిత్ర సృష్టించబోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. పోలీసులు కేసులు నమోదు చేసిన భయపడకుండా గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఇలాంటి అరాచకాలకు పాల్పడడం మండలంలో విలాసాగర్ గ్రామం సంచలనంగా మారింది. ఇప్పటికైనా అధికారులు ఈ గ్రామం పై ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

Union Bank of India
కందికల్ బ్రాంచ్, 18-5-922/924, లాల్‌దర్వాజ బయట, హైదరాబాద్-500053, ఫోన్: 9137632760

**(రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందికల్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 04.01.2024** ప్రకారము ఋణగ్రహీతైన **శ్రీ జి. శ్రీనివాస్ శర్మ, తండ్రి: జి ప్రభాకర్ శర్మ,** నివాసం: ఇం.నెం. 18-147-1/471, మారుతీ నగర్, పీర్జాదిగూడ గ్రా॥ & మున్సిపాలిటీ, మేడిపల్లి మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500092 మరియు **సహ-దరఖాస్తుదారు: జి రోజ రమని, భర్త: జి. శ్రీనివాస్ శర్మ,** నివాసం: ఇం.నెం. 18-147-1/471, మారుతీ నగర్, పీర్జాదిగూడ గ్రా॥ & మున్సిపాలిటీ, మేడిపల్లి మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500092 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 42,14,992.36 (రూపాయలు నలభై రెండు లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల తొంభై రెండు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + వడ్డీ + ఇతర** ఖర్చులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు ఋణగ్రహీత మరియు హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **21 మార్చి, 2024న** స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందికల్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 42,14,992.36 (రూపాయలు నలభై రెండు లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల తొంభై రెండు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + వడ్డీ + ఇతర ఖర్చుల** క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు ఋణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ మున్సిపాలిటీ మరియు పీర్జాదిగూడ గ్రా॥ పరిధిలోని మారుతీనగర్ వద్ద సర్వే నెంలు. 147 & 148లోని 150 చ॥గ॥ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 1లో నిర్మించబడిన నివాస గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** నాలా, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 2, **తూర్పు:** యజమానుల భూమి, **పడమర:** 25'0 వెడల్పు రోడ్డు.

తేది: 21.03.2024, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ బ్రాంచ్, కోఠి, హైదరాబాద్-500095. ఫోన్: 040-24683001-3004 ఇ-మెయిల్: ubin0802051@unionbankofindia.bank

**అమ్మకం గురించి తెలియజేస్తూ, ఋణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6) క్రింద**

దిగువవారికి, ఋణగ్రహీత: 1(ఎ) శ్రీ కన్వర్ పరంవీర్ సింగ్, ఫ్లాట్ నెం. 7524, బ్లాక్ 7, 2వ అంతస్తు, జనప్రియ మెట్రోపోలీస్, వార్డు నెం. 8, బ్లాక్ నెం. 4, ఫతేనగర్ గ్రా॥, హైదరాబాద్-500018, తెలంగాణ.
1(బి) శ్రీమతి ఉమ కన్వర్, ఫ్లాట్ నెం. 7524, బ్లాక్ 7, 2వ అంతస్తు, జనప్రియ మెట్రోపోలీస్, వార్డు నెం. 8, బ్లాక్ నెం. 4, ఫతేనగర్ గ్రా॥, హైదరాబాద్-500018, తెలంగాణ.
సర్/మేడమ్,
**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ పరంవీర్ సింగ్ కన్వర్‌కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుల్తాన్ బజార్ బ్రాంచ్** వారు **తేది: 14.12.2023తో డిమాండ్ నోటీస్** జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 12.03.2024న** స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**ఆస్తి షెడ్యూల్**

హైదరాబాద్, ఫతేనగర్ గ్రా॥, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 8 వద్ద సర్వే నెంలు. 74/పిలోని భాగము మరియు 75/పిలలో మొత్తం 43398.00 చ॥గ॥లు లేదా 36,340.64 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన జనప్రియ మెట్రోపోలీస్‌లో బ్లాక్ నెం. 7లో గల 2వ అంతస్తులోని 850 చ॥అ॥ల విస్తీర్ణము కామన్ ఏరియాలతో కలుపుకొని సగం పూర్తైన ఫ్లాట్ నెం. 7254లో, మొత్తం స్థలంలో 28.05 చ॥గ॥లు లేదా 23.496 చ॥మీ॥ల విస్తీర్ణము అవిభాజ్యవాటాతో కలుపుకొని యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 7253, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 7255, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** మెట్లకు దారి.

ప్రదేశం: కోఠి, తేది: 19.03.2024, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మరిపెడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక....





**డోర్నకల్ మార్చ్ 26(నినాదం న్యూస్ )** మరిపెడ మండల ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మరిపెడ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గండి విష్ణు ఆధ్వర్యంలో మంగళవారం సమావేశమై ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పర్వతం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మారం అనంతరాములు,కోశాధికారిగా బోడపట్ల సతీష్ లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రేఖ అశోక్, మూడవత్ రవి,సహాయ కార్యదర్శులుగా మూడు శ్రీకుమార్, బాశిపంగు వెంకన్నలను,గౌరవ సలహాదారులుగా దాసరోజు బాలకృష్ణ, వంకాయలపాటి తిరుమలరావు, కారంపూడి వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తూ, రిపోర్టర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.ఈ ఎన్నికలలో కార్యవర్గ సభ్యులు,రిపోర్టర్లు గండి నాగరాజు, పులుసు సతీష్,దేవరశెట్టి శ్రీశైలం,బోడ శ్రీను, తిరుపతి, మహేందర్, చింత వెంకన్న,ఉపేందర్, రాంపల్లి కపిల్,గందసిరి ఉప్పలయ్య, ఉప్పల రమేష్,బోడపట్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

నినాదం

# సంపాదకీయం

## ఎంతకాలమీ పర్యావరణ విధ్వంసం !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. మంచినీటి కొరత, సాగునీటి కొరత తీవ్రంగా మారింది. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేసారు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలురాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టాం. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. ఇంతకాలం మొక్కలు నాటేందుకు కొందరు చేసిన ప్రయత్నాలు..కేవలం ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అని ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటు వ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరిస్తున్నా ప్రజలు చలించడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కరోనాతో గత రెండేళ్లపాటు పరిశుభ్రత, పారిశుధ్యానికి పెద్దపీట వేశారు. పరిసరాల ను ఎప్పటి కప్పుడు క్లీన్ చేయిం చారు. వీధులను శానిటైజ్ చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. సెకండ్ వేవ్ అంతకన్నా తీవ్రంగా ఉన్నా ...థర్డ్‌వేవ్ అంతంతమాత్రంగానే ముగియడంతో మళ్లీ యధాతథ స్థితికి వచ్చారు. ముందులాగా పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. ప్రజలను వారి మానాన వారిని వదిలేశారు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్త కుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండిపోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పు లతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఉత్తర భారతం అయితే మరీ నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే కరోనాలాంటి వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి. మంచి అలవాట్లను ఊరూవాడా విస్తరింప చేసుకోవాలి.

# అడుగంటిన జలాశయాలు



హైదరాబాద్:

మార్చి మాసం లోనే తెలంగాణలో ఉష్ణోగ్రతలు మండు వేసవిని తలపిస్తున్నాయి. సెగల ధాటికి ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వేగంగా తరిగిపోతు న్నాయి. ఉన్న కొద్దిపాటి నీటిపై వేసవి అవసరాల దృష్టా పొదుపు చర్యలు తీసుకుంటుంటే ..మరోవైపు సెగలు చిమ్ముతున్న ఉష్ణోగ్రతల ధాటికి రిజర్వాయర్లలో నీటి అవిరి శాతం పెరుగుతూ వస్తోంది. తెలుగు రాష్ట్రాలకు జీవనాడులుగా ఉన్న కృష్ణా, గోదావరి ,పెన్నా నదుల పరివాహకంగా ఉన్న 14 ప్రధాన జలాశయాల్లో నీటి నిలువలు రోజు రోజుకు తరిగిపోతున్నాయి. ఈ జలాశయాల్లో గరిష్ట స్థాయి నీటినిలువల్లో 70శాతం పైగా ఖాళీ అయ్యాయి. వీటిలో పూర్తి స్థాయి నీటినిలువ సామర్థం 963 టీఎంసీలు కాగా, ప్రస్తుతం వీటిలో నీటినిలువ 295టిఎంసీలకు పడిపోయింది. గత ఏడాది వేసవిలో ఈ సమయానికి ఈ జలాశయాల్లో 511టిఎంసీల నీరు నిలువ ఉండేది. గత ఏడాదితో పోలిస్తే వీటిలో నీటినిలువలు 216టిఎంసీలు తక్కువగా ఉన్నాయి. కృష్ణానది పరివాహకంగా ప్రధాన ప్రాజెక్టుల పరిస్థితి ఊస్సూరుమనిపిస్తోంది. రాష్ట్ర ముఖద్వారాంలో ఉన్న జూరాల జలాశయం రోజురోజుకు అడుగంటుతోంది. ఈ జలాశయంలో గరిష్టస్థాయి 9.66టిఎంసీలకు గాను ప్రస్తుతం 3.48టిఎంసీల నీరు నిలువ ఉంది. శ్రీశైలం జలాశయం మరింతగా అడుగంటి పోయింది. 215టీఎంసీల పూర్తి స్థాయి నీటినిల్వ సామర్థం ఉన్న ఈ జలాశయంలో నీటినిలువ 34టిఎంసీలకు తరిగిపోయింది. నీటిమట్టం కూడా 810అడుగుల డెడ్ స్టోరేజికి చేరుకుంది. గత ఏడాది ఈ జలాశయంలో నీటినిలువ ఈ సమయానికి 821అడుగుల వద్ద 41టిఎంసీల నీరు నిలువ ఉండేది. గత ఏడాదితో పోలిస్తే ఏడు టీఎంసీలు తక్కువగా ఉంది. జలాశయంలో 179టీఎంసీల ఖాళీ ఏర్పడిరది. దిగువన నాగార్జునసాగర్‌లో నీటిమట్టం మరింత వేగంగా తరిగి పోతోంది. సాగర్ జలాశయం విస్తరణ పరిధి అధికంగా ఉండటంతో ఎండల తీవ్రతకు నీటి అవిరి శాతం పెరుగూతూ వస్తోంది. జలాశయంలో 312టీఎంసీల గరిష్ట నీటి నిలువ సామర్థానికిగాను ప్రస్తుతం ఇందులో 139టిఎంసీల నీరు నిలువ ఉంది.నీటిమట్టం 513అడుగులకు చేరింది. మరో మూడు అడుగులు ఖాళీ అయితే ఇక సాగర్ జలాశయంలో నీటినిల్వ డెడ్‌స్టోరేజికి పడిపోనుంది. గత ఏడాది ఇందులో ఈ సమయానికి 191టిఎంసీల నీరు నిలువ ఉండేది. ఈ సారి 52టిఎంసీల నీరు తక్కువగా ఉంది. జలాశయం 172టీఎంసీల మేరకు ఖాళీ ఏర్పడిరది. దిగువన ఉన్న పులిచింతల జలాశయాన్ని కూడా ఎడా పెడా తోడేశారు. ఇందులో నీటినిల్వ 4.70టిఎంసీలకు పడిపోయింది. గరిష్ఠస్థాయి 45టిఎంసీల నిల్వ సామర్ధం ఉన్న ఈ జలాశయంలో గత ఏడాది ఈ సమయానికి 42టిఎంసీల నీరు నిలువ ఉండేది.

ప్రకాశం బ్యారేజి కింద ఏపిలో అవసరాల పేరుతో పులిచింతల నుంచి 40టిఎంసీల నీటిని తోడేశారు. కృష్ణాకు ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర నదీ ఇసుక తిన్నెలు తేలి ఎడారిని తలపిస్తోంది. తుంగభద్ర ప్రాజెక్టులో పూర్తి స్థాయి 105టిఎంసీల నిలువ సమార్థానికి గాను ప్రస్తుతం ఇందులో 5టిఎంసీలు మాత్రమే ఉన్నాయి. గత ఏడాది ఈ సమయానికి ఇందులో 23టిఎంసీలు నిలువ వుండేవి. ఈ ఏడాది మొత్తంగా తుంగభద్ర నదిద్వారా తెలుగు రాష్ట్రాలకు 20టిఎంసీలకు మించి దక్కలేదు. ఇక, గోదావరి నదిపరివాహకంగా జలాశయాలపై ఈ వేసవిలో మేడిగడ్డ ఎఫెక్ట్ గట్టిగానే పడిరది. మేడిగడ్డ నుంచి ప్రాణహిత నదీజలాల ఎత్తిపోత ఆగిపోయవటంతో ఎగువన ఉన్న శ్రీరాంసాగర్ జలాశయంపైన నీటి వత్తిడి పెరిగిపోయింది.

దీంతో శ్రీరాం సాగర్ జలాశయం ఇప్పటికే 80శాతం ఖాళీ అయిపోయింది. 90టీఎంసీల గరిష్ట నీటినిలువ సామర్థం ఉన్న ఈ జలాశయంలో ప్రస్తుతం 17టిఎంసీలు మాత్రమే మిగిలి ఉన్నాయి. గత ఏడాది ఈ సమయానికి ఇందులో 40టీఎంసీల మేరకు నీరు నిలువ ఉండేది. దిగువన శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో 20టీఎంసీల గరిష్ట నీటినిలువ సామర్థానికిగాను ఇందులో 8.72టిఎంసీల నీరు మిగిలివుంది. గత ఏడాది ఎల్లంపల్లిలో 17టిఎంసీల నీరు నిలువ వుండేది. నిజాం సాగర్‌లో 7టిఎంసీలు, సింగూరులో 20,కడెంలో 3, లోయర్‌మానేరులో 7, మిడ్‌మానేరులో12టీఎంసీల నీరు మిగిలి వుంది. ఏపిలో ఉన్న వెలుగోడు రిజర్వాయర్‌లో 16టీఎంసీల గరిష్టస్థాయికిగాను 1.50టిఎంసీల నీరు నిలువ ఉంది.పెన్నానది పరివాహకంగా సోమశిలలో కూడా 77టిఎంసీల పూర్తి స్థాయి నీటినిలు సామర్థానికిగాను 14టిఎంసీల నీరు మిగిలివుంది. గత ఏడా ఈ జలాశయంలో ఈ సమయానికి 58టిఎంసీల నీరు నిలువ ఉండేది. కండలేరులో కూడా 68టిఎంసీల పూర్తి స్థాయి నిలువ సామర్థానికి గాను 9టిఎంసీలు మాత్రమే మిగిలి వుంది. గత ఏడాది ఈ సమయానికి ఇందులో 43టిఎంసీలు నిలువ ఉండేది.

# చుక్కలను తాకుతున్న విద్యుత్ డిమాండ్

హైదరాబాద్:



తెలంగాణలో విద్యుత్ అవసరం అనూహ్యంగా పెరుగుతోంది. వేసవి కారణంగా ఇళ్లలో కరెంట్ వినియోగం పెరిగింది. అలాగే యాసంగి పంటలు సాగులో ఉన్నందున కూడా విద్యుత్ వాడకం అధికంగా ఉంది. 24 గంటలు కరెంట్ సరఫరా కోసం రోజుకు రూ.40 కోట్లు వెచ్చించి తెలంగాణ డిస్కంలు అదనంగా భారత ఇంధన ఎక్స్ఛేంజ్(ఐఈఎక్స్)లో కరెంటును కొంటున్నాయి. ఒక్కోరోజు 8 కోట్ల యూనిట్లు అదనంగా కొంటేనే నిరంతర సరఫరా సాధ్యమవుతోంది. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ నెలలో ఆరు రోజులు 30 కోట్ల యూనిట్లకుపైగా వినియోగం నమోదవడం సరికొత్త రికార్డు. గతంలో అత్యధిక వినియోగం 2023 మార్చిలో 29.7 కోట్ల యూనిట్లుంటే ఈ ఏడాది మార్చి 7, 8, 12, 13, 14, 15 తేదీల్లో రోజుకు 30 కోట్ల యూనిట్లకుపైగా కరెంటు వినియోగమైంది. రాష్ట్ర చరిత్రలో అత్యధిక వినియోగం ఈ నెల 14న 30.85 కోట్ల యూనిట్లుగా నమోదైంది. వాతావరణం చల్లబడటంతో గత రెండు రోజుల నుంచి కొద్దిగా వినియోగం తగ్గడంతో డిస్కంలు ఊపిరిపీల్చుకున్నాయి. కానీ, మరో నెలరోజులు భారీ వినియోగం ఉంటుందని సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నాయి. యాసంగి పంటలు ఏప్రిల్ చివరిదాకా సాగులో ఉంటాయి. వాటి కోతలయ్యే దాకా అధిక వినియోగం ఉంటుందని విద్యుత్ ఇంజినీర్లు చెప్పారు. వినియోగం ఎంత పెరిగినా ఎక్కడా కోతల్లేకుండా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో డిస్కంలు అందుకు అనుగుణంగా ఐఈఎక్స్‌లో భారీగా కొంటున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా ఫిబ్రవరిలో 12,779 కోట్ల యూనిట్ల కరెంటు వినియోగమైందని.. 8 శాతం డిమాండ్ అదనంగా పెరిగిందని కేంద్ర విద్యుత్ శాఖ తెలిపింది. ప్రస్తుత సంవత్సరం(2023`24)లో ఇంకా ఈ నెల మిగిలి ఉండగానే ఫిబ్రవరి ఆఖరు నాటికే మొత్తం విద్యుత్ వినియోగంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలంగాణ 8వ స్థానంలో ఉందని కేంద్ర విద్యుత్ మండలి(సీఈఏ) తాజా నివేదికలో వెల్లడిరచింది. అత్యధికంగా మహారాష్ట్ర 1,88,164 మిలియన్ యూనిట్లతో అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ 1,37,758, గుజరాత్ 1,33,194, తమిళనాడు 1,13,816, రాజస్థాన్ 97,883, మధ్యప్రదేశ్ 90,819, కర్ణాటక 84,186, తెలంగాణ 76,091, ఏపీ 73,458 మిలియన్ యూనిట్లు వినియోగించాయి.

## ఓటు వజ్రాయుధం



ఓటు హక్కు
మన జన్మహక్కు
ఓటు ప్రజాస్వామ్య
సాధానికి పునాది

ఓటును అమ్ముకోకు
అభివృధిని అడ్డుకోకు
సారా చీరలతో
ఓటును అలంకరించకు

బతుకును భాదల మయం చేసుకోకు
మాయ మాటలకు
చుక్క బొక్కకు మోసపోకు
ఉచితాల ఉచ్చులో చిక్కుకోకు

ప్రగతిని అడ్డుకోకు
ఓటు ప్రగతికి బాట
పురోగతికి దిక్సూచి
ఓటంటే ఆయుధం
అధికార మార్పిడికి బ్రహ్మాస్త్రం

ఓటు మార్పుకు సాధనం
ఓటు చట్టసభల్లో నీగొంతు కావాలి
ఓటు శాసననిర్మాతను
సృష్టిస్తుంది ఓటును అమ్మకు

అభివృద్ధిని మరువకు
ఓటును ఉపేక్షించకు
ప్రజోధ్ధారణకు ఓటు మదుపు ప్రజాబ్యుధ
యానికి పెట్టుబడి

భవితను నిర్ణయించుకో
నోటుకు ఓటు ప్రగతికి చేటు
ఓటు తూటా కంటే గొప్పది
ఓటు రాజ్యాంగమిచ్చిన వరం
కారాధు మనీ మధ్యం పరం

ఓటుతో నేరచరితులను అడ్డుకో
నీతి నిజాయితీ గల
ప్రజా ప్రతినిదిని ఎన్నుకో
అక్రమార్కులను అడ్డుకో
అభివృద్ధి ప్రగతి శీలురను ఎన్నుకో

ఉచితాలు వద్దు ఉద్దరణే ముద్దు
జవాబుదారీతనం
పారదర్శక పాలనే హద్దు
సచ్చీలురను ఎన్నుకో సత్వరాభివృదికి
సారథిగా నిలువు అక్రమాలను అరికట్టి
సామాజిక న్యాయం కోసం

ఓటెయ్యిఅవినీతి అంతానికి
ఓటే వజ్రాయుధం ఓటును అంగట్లో
అమ్ముకోకు
ఓటు ప్రగతికి దారి దీపం కావాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షుడు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771

(ఆధ్యాత్మిక చింతన )

# జీవితనావను నెట్టాల్సిందే!

పదమూడేళ్లు అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాత వాసం..బతుకంతా అడవుల పాలు. అయినా సరే పాండవులు బతికారు. శ్రీరాముడు బతికాడు. ఎవరు ఈ బతుకును వద్దన్నారు? చాకచక్యంగా జీవిత నావను నెట్టుకుపోతే ప్రయాణ దూరం తగ్గిపోతుంది. లక్ష్యం చేరువవు తుంది. అన్నీ ఉన్న వాళ్లు బతుకుతారు. ఏమీ లేనివాళ్లు సైతం బతుకుతారు. కళ్లులేనివారు, కాళ్లులేనివారు కూడా అద్భుతాలు చేస్తున్నారు. సర్వాంగాలతో చక్కటి శరీరం ఇచ్చిన సర్వేశ్వరుడికి మనం ఎంతో రుణపడి ఉండాలి. మరణం గురించి పదేపదే ఆలోచించనక్కర్లేదు. మరణం బతుకు రహస్యం ముడి విప్పుతుంది. బతుకు జీవనసారం అనుభవంలోకి తెస్తుంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యను నల్ల బల్ల మీద నుంచి తుడిచి వేస్తే సమస్య పరిష్కారం కాదు. శోధించి, సాధించాలి. జీవించి చూపించి, సత్యాన్ని సాధించాలి.చెట్లు పైకి ఎదుగుతాయి. నిన్నటి వరకు పాకే పిల్లాడు ఈ రోజు నడుస్తాడు. సన్నటి పాయలుగా పారే నది, ప్రవహించి ప్రవహించి సముద్ర రూపం పొందుతుంది. గొప్పగా బతకడంలోనే బతుకు రహస్యం బోధ పడుతుంది. దివ్యంగా బతకడంలో జీవన పరమార్థం నెరవేరుతుంది. బతకడం ఎవరూ నేర్పనక్కర్లేదు. శరీరంలో, మనసులో, ఆత్మలో బతుకు విత్తనం ఎప్పుడో వేశాడు ఆ పైవాడు. దాని మీద ఆనందం అనే ఎరువు వేసి, సంతోషం అనే నీళ్లు జల్లుతూ ఉండాలి. అప్పుడు బతుకు వృక్షం పచ్చగా ఎదుగుతుంది. మనం వృక్షాలుగా మారితే చిలుకలు వాటంతట అవే వచ్చి వాలుతాయి. కోకిలలు చెట్లను వేదికలు చేసుకుని కచేరీలు చేస్తాయి. బతుకు ఒక పాట. హాయిగా పాడుకోవాలి. బతుకు ఒక ఉత్సవం. ఆనందానికి అర్థం చెప్పాలి. విషాదంగా ఉండటం ఆధ్యాత్మికత అని ఎవరూ చెప్పలేదు. విషాదాన్ని జీవితం నుంచి తరిమికొట్టడమే దివ్యమైన జీవితం! అజ్ఞానమే బతుకును అవగాహనకు రానివ్వకుండా చేస్తుంది. మొత్తం బతుకంతా బతకడానికే వచ్చింది. ఏదో ఒక పడవ తీసుకుని, ఎవరికి వారే సరంగులై నది దాటి ఒడ్డు చేరుకోవాలి. మరో ప్రయాణం మొదలు పెట్టాలి. ఈ యాత్ర ఆగదు. ఇది బతుకు యాత్ర..



## మంత్రి సమక్షంలో 150 మంది అనుచరులతో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ సురేష్ యాదవ్



కుత్బుల్లాపూర్, మార్చి 26 (నినాదం న్యూస్) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ మాజీ ఎంపీటీసీ ఆవుల సురేష్ యాదవ్ తన 150 మంది అనుచరులతో, బక్క మల్లేష్, యస్. కుమార్ యాదవ్ మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి సాధనంగా ఆహ్వానించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త నాయకుడుగా భావిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.

## బంగారం మైసమ్మ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.



కుత్బుల్లాపూర్, మార్చి 26 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125-గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడ రాజీవ్ గాంధీ నగర్ లోని బంగారు మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో పిల్లలు ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతినగర్ దోభీఘాట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి





మల్కాజిగిరి, మార్చి 26(నినాదం న్యూస్) : మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్‌లో ఉన్న ధోబిఘాట్‌లో మంగళవారం రజక సంఘం సభ్యులతో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోభిఘాట్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, జెఏసీ నాయకులు వెంకన్న, మల్లేష్ యాదవ్, నర్సింగరావు, వాపు, పరమేష్, కాటం రాజు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళ, యువజన సంఘాల నేతలు, రజక సంఘం నేతలు సత్యనారాయణ, కాసర్ల నాగరాజు, యాదగిరి, శ్రీకాంత్, తిరుపతి, లక్ష్మణ్, శంకర్, పెద్దలు, సతీష్, ప్రవీణ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించుటకు పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలి.

ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.



కుత్బుల్లాపూర్, మార్చి26 (నినాదం న్యూస్) : మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రడ్డిని అతి భారీ మెజార్టీతో గెలిపించుటకు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఇతర పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్జా సంక్షేమం కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కేయం ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి , జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్‌లక్ష్మి, ఏ బ్లాక్, బి బ్లాక్ అధక్షులు, డివిజన్ నాయకులు హాజరై మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుటకు వ్యూహాలపై తమ ఆలోచనలను పార్టీ శ్రేణులకు వివరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు, ఎన్యఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు


## భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతమును ఆచరించిన భక్తులు



మల్కాజిగిరి, మార్చి 26(నినాదం న్యూస్) : మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్‌బాగ్ ఆర్ యు బి వద్ద ఉన్న సాయిబాబా ఆలయము నందు సోమవారం పాల్గుణ పూర్ణిమ సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సత్య పండిట్ మాట్లాడుతూ భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతం ను ఆచరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ సభ్యులు చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపిలో చేరిన మల్లంపేట్ బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు

**కమలం కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన ఈటల రాజేందర్, కూన శ్రీశైలం గౌడ్.**



కుత్బుల్లాపూర్, మార్చి26 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట 21 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి ఆంజనేయులు మల్లంపేట్ లోని ఎస్ ఎం ఎన్ ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో మల్కాజ్గిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నేత శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. మల్లంపేట్ 21 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబరి లక్ష్మి – ఆంజనేయులు తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండిగూడెం గణేష్, గాండ్ల బాలరాజు, కొండా శ్రీకాంత్ లతో పాటు సుమారు 200 మంది బీజేపీ లో చేరగా, వారికి ఈటల రాజేందర్, కూన శ్రీశైలం గౌడ్ లు కమలం పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డా.ఎస్ మల్లారెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, కౌన్సిలర్ రాజిరెడ్డి, మల్లేష్ యాదవ్, గోనె మల్లారెడ్డి, అతిష్ బాబు, నర్సింగ రావ్, శ్రీనివాస్ గౌడ్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాలపై దాడులకు పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.



కుత్బుల్లాపూర్ మార్చి 26 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది మంగళవారం తెల్లవారుజామున పేద వీధివ్యాపారుల వ్యాపారాలపై దాడులు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులోని దుకాణ సముదాయాలను పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో కలిసి గాజులరామారం సర్కిల్ కార్యాలయానికి చేరుకొని ఉప కమిషనర్ మల్లారెడ్డితో సమస్య తీవ్రతను చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులో అనేకమంది వీధి వ్యాపారులు కూరగాయలు, పూలు, పండ్లను అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వీరిని వీధి వ్యాపారులుగా కొనసాగిస్తూ జిహెచ్ఎంసి అధికారులు గతంలో గుర్తింపు కార్డులను కూడా అందజేశారన్నారు. నేడు మున్సిపల్ అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా షాపూర్ నగర్ మున్సిపల్ షాపూర్ నగర్ మార్కెట్ రోడ్డులోని తోపుడు బండ్లు, రోడ్డు పక్కన ఉన్న దుకాణాలపై విచక్షణారహితంగా దాడులు నిర్వహించి సామాగ్రిని, తోపుడు బండ్లను విరగొట్టి నానా హంగామా చేశారని, సదరు అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే వీధి వ్యాపారుల పక్షాన పోరాటం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జనరల్ సెక్రెటరీ సిద్ధిక్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ప్రభుదాస్, చిన్న చౌదరి, గోవర్ధన్ రెడ్డి, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు బై సర్వే నెంబర్లతో అనుమతులు


# రుద్ర కన్స్ట్రక్షన్ లీలలు

**నిర్మాణదారుడు నవీన్ ఎమ్మెల్సీ కవిత అనుచరుడు కావడమే కారణమా?**

**హెచ్‌ఎండిఏ, మున్సిపల్ అధికారుల పనితీరుకు నిదర్శనం.**

**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ.**







కుత్బుల్లాపూర్, మార్చి26 (నినాదం న్యూస్) : నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నందు రుద్ర కన్స్ట్రక్షన్ పి నవీన్ కవిత అనుచరుడిని అంటూ 17 అపార్ట్మెంట్ల నిర్మాణానికి తప్పుడు బైసర్వే నెంబర్లతో అనుమతులు పొందడం, టిడిఆర్ అనుమతి అంటూ అదనపు అంతస్తుల నిర్మాణం చేపట్టడం హెచ్‌ఎండిఏ మున్సిపల్ అధికారుల పనితీరుకు నిదర్శనమని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ తెలిపారు. టి డి ఆర్ అనుమతి పేరుతో నిర్మాణం(ఎస్ ం5) ఇరిగేషన్ నాలా ఎన్ ఓ సి లేకుండానే నిర్మాణం అనుమ తులు, రోడ్డు కబ్జా, ప్రతి అపార్ట్మెంట్ సరైన సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపట్టడం, అన్ని అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ అపార్ట్మెంట్ నిర్మాణంపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం, స్థానికులతో కలిసి బిజెపి నాయకులు నిరసన తెలిపినా అధికా రులు పట్టించుకోకపోవడంలో ఆంత ర్యం ఏమిటని బిజెపి నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భం గా బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్, ప్రగతి నగర్ నందు సర్వే నెంబర్ 145,146, 156,157 నందు 17 నిర్మాణా లకు, సర్వే నెంబర్ 155,162,163, 164, 165 రెండు నిర్మాణాలకు, సర్వే నెంబరు 142 లో ఒక నిర్మాణానికి జిం4 అంతస్తుల నిర్మాణానికి టీఎస్బీ బిపాస్ ద్వారా అనుమ తులు పొందారు. జిం5 అంతస్తులు నిర్మిం చడమే కాకుండా ఒక్కొక్క బిల్డింగు నిర్మాణా నికి అనుమతులు తీసుకొని అన్ని కలిపి ఒకే కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేయడం, సర్వే నెంబర్ 145, 156, 157 ఫ్లాట్ నెంబర్ 234 నందు లేఔట్ ప్రకారం రోడ్ ఆక్రమించుకొని అక్రమ అనుమతులు నిర్మాణం చేయడమే కాకుండా టి డి ఆర్ అనుమతులు అంటూ అదనపు అంతస్తులు నిర్మాణం చేపట్టిన అధికారులు చర్యలు చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ లేఔట్ నందు రోడ్డు 179 నుండి 203 వరకు ఉన్న ప్లాట్ నెంబర్లకు 234/ఏ, బి, సి, డి, ఈ, ఎఫ్, జి, హెచ్, ఐ, జె, కె, ఎల్ గా కోరుకుంటూ అనుమతులు నిజాంపేట్ మున్సిపల్ అధికారులు ఏ విధంగా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. హెచ్‌ఎండిఏ అధికారులు ఫ్లాట్ నెంబర్ తప్పు ఉన్న ఏ విధంగా టిడిఆర్ ఇచ్చారని? 13 అపార్ట్మెంట్ల కలుపుకొని ఒకే గేటెడ్ కమ్యూనిటీ లాగా ఏ విధంగా నిర్మించాలని ఈ విధంగా చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు అన్నారు. ప్లాట్ నెంబర్ 289, 290లో రెండు అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ కమ్యూనిటీ లాగా నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధం కాదా? సర్వేనెంబర్ 145 146 నుంచి ఇరిగేషన్ సంబంధించిన నాలా వెళ్తున్న కూడా ఇరిగేషన్ ఎన్ఓసి లేకుండా అనుమతులు ఏవిధంగా ఇచ్చారని అధికారుల తీరును తప్పుపట్టారు. సర్వే నెంబరు 162, 163 ,164 ,165 నందు రెండు అపార్ట్మెంట్లు కలిపి ఏ విధంగా ఒకే అపార్ట్మెంట్ లాగా నిర్మాణం ఏ విధంగా సాధ్యం? రుద్రా కన్స్ట్రక్షన్ సంబంధించి "పళ్లెంపాటి నవీన్" అనే వ్యక్తి నిజామాబాదులో 500 విల్లా నిర్మాణం నుంచి బిఆర్ఎస్ నిజాంపేట్ ఎమ్మెల్సీ కవిత తో వున్న అనుబంధంతో నిజాంపేట్ లో అడ్డదొడ్డంగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందడమే కాకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరించడం అందుకు నిదర్శనమని ఆరోపించారు. అక్రమ అంతస్తుల నిర్మాణం, అపార్ట్మెంట్లు కలిపి గేటెడ్ కమ్యూనిటీ లాగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇరిగేషన్ అనుమతి లేకుండా నాలాపై అపార్ట్మెంట్ల నిర్మాణం, రోడ్డు కబ్జా, ఫ్లాట్ నెంబర్ ఉన్న తప్పుడు ఫ్లాట్ నెంబర్ తో బై సర్వే నెంబర్లతో అనుమతులు నిజాంపేట్ కార్పొ రేషన్ నుంచి ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణం అనుమతు లపై ఫిర్యాదు చేసి 20 రోజులు గడిచిన చర్యలు తీసుకోకుండా సహకరించ డానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ కవిత అనుచరుడని పేరు ఉండడం వల్లనే ఇవన్నీ సాధ్యమైనాయనీ ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఇప్పటికైనా రోడ్డు కబ్జా, ఇరిగేషన్ నాలా ఎన్వోసీ లేకపోవడం, బై సర్వే నెంబర్లతో తప్పుడు అనుమతులు, టిడిఆర్లో అవకతవకలు, స్థానికంగా ఉన్న టిఆర్ఎస్ మేయర్ భర్త సహకారం, నిజాం పేట్ కమిషనర్ రామకృష్ణ అనుమతులు రుద్ర అక్రమ కన్స్ట్రక్షన్ నిర్మాణాలకు నిదర్శన మని తెలిపారు. అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం, కవిత అనుచరుడు పి. నవీన్ కు చెందిన రుద్ర కన్స్ట్రక్షన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో జిల్లా ఇంటలిజోల్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మాధవ రావు, సీనియర్ నాయకులు హనుమయ్య,, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి





## ఎమ్మెల్యే పాయం

మణుగూరు మార్చి 26 ( నినాదం న్యూస్) : విద్యార్థులు చిన్నతనం నుండే విద్యను అభ్యసించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు అనేక మార్గాలు సూచించాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం మణుగూరు సుందరయ్య నగర్ లో ఉన్న బ్రైట్ మైండ్ ప్లే స్కూల్ వార్షిక వారోత్సవ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు విద్యను అభ్యసించే సులువైన మార్గాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని ఆయన అన్నారు. విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ముందుగా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో తోడ్పడుతుందని ఆయన అన్నారు. సరైన మార్గంలో విద్యార్థులు విద్యను అభ్యసించాలి అంటే తగినంత వ్యాయామం పుష్కరమైనటువంటి భోజనాలు సమకూర్చితే విద్య పట్ల విద్యార్థులు ఆసక్తి చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు. విద్య నేర్చుకోవడం అనేది ప్రతి మనిషిలో మూడో నేత్రం అని దానిని గమనించి విద్యార్థులు పెడదోవ పట్టకుండా సన్మార్గంలో నడిపించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టి కృషి ఎంతో అవసరమైన అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులుగా మారతారని వారే ఈ దేశానికి ఆదర్శవంతులుగా మిగులుతారని ఇందులో ఉపాధ్యాయుల విశేష కృషి ఉంటుందని అన్నారు. విద్యార్థుల పట్ల అంకితభావంతో తల్లిదండ్రులు ఉంటూ ఉపాధ్యాయులు కూడా గురుతర బాధ్యత ఉండాలని అన్నారు. ఇందులో ముఖ్యంగా మాతృదేవోభవ పితృదేవోభవ దేశభక్తిని కూడా చిన్నతనం నుండే విద్యార్థులకు అలవర్చుకోవాలని ఆయన సూచించారు. మారుతున్న కాలా అనుగుణంగా విద్యలో అనేక మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా విద్యాబోధన అందించాలని ఆయన సూచించారు. విద్య నేర్చుకున్న వాడు వివేకంతో పని చేస్తాడని విద్య లేనివాడు వింత పశువుగా మారే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఒక వ్యక్తి సామాజికంగా ఆర్థికంగా భౌతికంగా అభివృద్ధి చెందాలి అంటే ప్రధాన పాత్ర పోషించేది విద్య అని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు

## లోక్ సభ ఎన్నికల నిర్వహణకై అధికారులతో సమీక్ష చేసిన కలెక్టర్.



ఖమ్మం, మార్చి 26, (నినాదం న్యూస్): రానున్న లోకసభ ఎన్నికల నిర్వహణకై పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పీవో, ఏపీవో, ఎంవోల జాబితా సిద్ధం చేయాలన్నారు. వాస్తవ సిబ్బంది ఆవశ్యకతతో పాటు, రిజర్వ్ సిబ్బంది జాబితాలో ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణకు 5840 మంది సిబ్బంది అవసరం ఉండగా, 20 నుండి 30 శాతం రిజర్వ్ సిబ్బందితో కూడిన జాబితా సిద్ధం చేయాలన్నారు. నిబంధనల మేరకు పే స్కెల్, కేటగిరిని బట్టి, పీవో, ఏపీవో, ఓపివో ల నియామకం చేయాలన్నారు. ఎంపికచేసిన సిబ్బందికి సమాచారం అందించి, శిక్షణలో పాల్గొనేలా చర్యలు చేపట్టి, మొదటి విడత శిక్షణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఏఎస్వో కిషోర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో జరుగుతున్న ప్రమాదాలకు యాజమాన్యమే బాధ్యత వహించాలి ఐఎన్టిసి

మణుగూరు మార్చి 26( నినాదం న్యూస్) : సింగరేణి కాలరీస్ మణుగూరు బ్రాంచ్ లో జరుగుతున్న ప్రమాదాలపై యాజమాన్యం బాధ్యత వహించాలని మణుగూరు ఏరియా ఐ ఎన్ టి సి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు ఐఎన్టీసీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ లో గత నెల రోజులుగా జరుగుతున్న వర్ష ప్రమాదాలకు యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆయన అన్నారు. సింగరేణిలో కొంతకాలంగా సేఫ్టీ కమిటీలు భద్రతా సమావేశాలు నిర్వహించడం లేదని ఆయన అన్నారు. భద్రతపై సింగరేణి యాజమాన్యం అధికారులు కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. ఎంతో కాలం నుండి మణుగూరు పీకే ఓసి లో ప్రాజెక్ట్ ఆఫీసర్ మణుగూరు ఓసి



పీకే మరియు ఇతర అన్ని డిపార్ట్మెంట్లలో ఉండే అధికారులు సేఫ్టీ కమిటీలు సమావేశాలు నిర్వహించాలని, మేము హెచ్చరిస్తున్న ఎవరు స్పందించడం లేదని ఆయన అన్నారు. అధికారులకు ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మికులపై వారి భద్రతపై లేదని ఆయన విమర్శించారు. డిపార్ట్మెంట్లు గనులలో కార్మికులు తక్కువగా ఉన్నారని సా కు చూపుతూ కొన్ని గనుల శాఖలతో సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కార్మికుల భద్రత దృష్టిలో ఉంచుకొని జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా తక్షణమే భద్రత కమిటీలు నిర్వహించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అలాగే పీకే ఓసి ప్రాజెక్టుకు ఓసి ఫోర్త్ కూడా సేఫ్టీ కమిటీలు నిర్వహించాలని ఎన్నిసార్లు చెప్పినా పీకే ఓసి 2 కు ఒకటే కమిటీ అని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఆయన విమర్శించారు. బాబు కాలంలో సింగరేణిలో జరిగే ప్రతి ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎన్టిసి బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య యాదవ్ ఎస్ రాములు షాబుద్దీన్ జై రాజులు పాల్గొన్నారు.

## కవితపై తప్పుడు కేసు బనాయించారు : ఎంపీ రవిచంద్ర

### న్యాయ వ్యవస్థపై గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉంది: ఎంపీ రవిచంద్ర



ఖమ్మం మర్చి 26, (నినాదం న్యూస్) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఈడీ తప్పుడు కేసు బనాయించి విచారించిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఆమెకు ఏ మాత్రం సంబంధం లేనప్పటికీ రాజకీయ దురుద్దేశంతో కేసు పెట్టి జైలుకు పంపడం తీవ్ర విచారకరం, దురదృష్టకరమన్నారు.కవితను జైలుకు పంపడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఢిల్లీలో మంగళవారం తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. కవిత బెయిల్ పిటీషన్ ఏప్రిల్ 1న విచారణకు వస్తుందని తెలిపారు. మహానేత కేసీఆర్,ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ఇలాంటి వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడదని స్పష్టం చేశారు. లోకసభ ఎన్నికల్లో లబ్ధిపొందాలని బీజేపీ ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నదని, అటువంటివాటిని తమ తెలంగాణ ప్రజలు భగ్నం చేస్తారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ పట్ల తమకు అపారమైన గౌరవం, సంపూర్ణ విశ్వాసం ఉందని,కవిత నిర్దోషిగా బయటకు వస్తారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఉన్నారు.

## పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

### మరొక్కసారి మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు : తాండ్ర





ఖమ్మం మార్చి 26,( నినాదం న్యూస్) : భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని భాజపా అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం వినోద్ రావు హైదరాబాదు నుంచి ఖమ్మం చేరుకునే సందర్భంలో ఖమ్మం కాల ఒడ్డు వద్ద బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మయూరి సెంటర్ జెడ్పి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖమ్మం జిల్లాలో పార్టీని మరింత అభివృద్ధి చేసి గెలుపే లక్ష్యంగా ఖమ్మం పార్లమెంటును కూడా గెలిచి మోడీ సర్కార్లో 400 సీట్లలో ఖమ్మం సీటు కూడా ఉండేటట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మరొక్కసారి నరేంద్ర మోడీ పరిపాలన రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని అన్నారు.అలాంటి పరిస్థితి తెలంగాణలో కూడా, ఖమ్మం జిల్లా కూడా ఉన్నదని, ఖమ్మంలో కూడా ఏ పల్లెకి పట్టణానికి వెళ్లిన ఎక్కడికి వెళ్ళినా ప్రజలు,యువత మహిళలు, రైతులు రైతు కూలీలు భాజపాయందు మోడీ యందు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. ఖమ్మం పార్లమెంటులో భాజపాన్ని గెలిపించాలని ప్రజలు ఎంతో ఆత్రుతతో ఉత్సాహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అధిష్టానం ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ నాయకులు సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడుగుత్తా వెంకటేశ్వర్లు ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు నున్న రవి,మున్నా,చావ కిరణ్, రవి రాథోడ్, అల్లిక అంజయ్య,నాగేశ్వరరావు,ఎల్లంకి సుధాకర్, జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంత నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం

### లోపించిన పారిశుద్ధం.. పర్యవేక్షణ కరువు



కారేపల్లి, మార్చి 26 (నినాదం న్యూస్): కారేపల్లి మండలం, కొత్తతండా పరిధిలోగల మాదారం డోలమైట్మెంట్స్ అధికారుల పర్యవేక్షణలో ఇష్ట రాజ్యాంగ నిర్వహిస్తున్న వారాంతపు సంత పై అధికారుల పర్యవేక్షణ కరువైంది. లోపిస్తున్న పారిశుధ్యం.. ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం తాండవిస్తుంది. చెత్తాచెదారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్నట్లుగా మారుతుంది. మాదారం స్టీల్ ప్లాంట్ అధికారులు ఆధీనంలోకి తీసుకొని సంతను డెవలప్ చేసి రేకుల షెడ్లతో ఏర్పాటు చేయడం జరుగుతుందని గతంలో అనేక హామీలు ఇచ్చారు. కానీ నేడు కనీసం సంతవైపు అధికారులు చూడటం లేదు. పారిశుద్ధ్యం లోపించడంతో వ్యాపారులు రాకపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలకి వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్ అధికారులు సంతకి పునర్జీవనం కల్పించి సంత ఏర్పాట్లను చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

## ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామానే

### నామాను భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిఆర్ఎస్ జిల్లా నేత బత్తుల శ్రీనివాసరావు



కారేపల్లి, మార్చి 26 (నినాదం న్యూస్):
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంటు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు పోటీలో ఉంటారని, ఎలాంటి అపోహలను కార్యకర్తలు నాయకులు నమ్మవద్దని జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఖమ్మం పార్లమెంటు నుండి గెలుపొందిన నామ నాగేశ్వరరావు తిరిగి ఈసారి పార్టీ తరపునుండే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. అనేకమంది నామా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని పార్టీ మారరని, కెసిఆర్ నామాను ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించారని అన్నారు. ఈసారి మరింత భారీ మెజార్టీతో ఆయన గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ పాల్గొన్నారు..

## అనారోగ్యంతో ఉన్న వారికి స్పాట్ వేల్యూయేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలి.

### పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మధు.

ఖమ్మం మార్చి26, (నినాదం న్యూస్) : అనారోగ్యంతో బాధపడుతున్న వారికి స్పాట్ వాల్యూ నుంచి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు అన్నారు. మంగళవారం సమస్యతో కూడిన వింత పత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కి సోమశేఖర్ శర్మకు అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుండి మొదలయ్యే పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ నుండి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, వికలాంగులకు , పదవీ విరమణకి మూడు సంవత్సరాలు లోపు ఉన్న వారికి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. పి.అర్.టి.యు. జిల్లా శాఖ ఇచ్చిన వినత పత్రాలపై జిల్లా విద్యా శాఖ అధికారి సానుకూలంగా స్పందించారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, రెబ్బా శ్రీనివాస్, టేకుమట్ల హుస్సేన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.విజయ అమృత్ కుమార్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థికి ఉపాధ్యాయుడి దండనా

### విచక్షణరహితంగా చితకబాదిన వైనం
### కనికరం చూపని ఉపాధ్యాయులు
### దెబ్బలతో విలవిలలాడిన విద్యార్థి

సంగారెడ్డిప్రతినిధి, మార్చి 26(నినాదంన్యూస్) :
విద్యార్థికి ఓ ఉపాధ్యాయుడు దండనా విధించాడు. చిన్నపిల్లాడని చూడకుండా సహనం కొల్పోయి విచక్షణ రహితంగా విద్యార్థిని చితకబాదాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కందిమండలంలోని చోటుచేసుకుంది. కేశవరెడ్డి స్కూల్ యజమాన్యం 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం మహిత్ ను తీవ్రంగా దండించారు. విద్యార్థి నొప్పితో విలవిల్లాడుతున్నా పట్టించుకోని ఆ టీచర్ రాక్షసంగాప్రవర్తించాడు. ఆపై దిక్కున్నచోట చెప్పుకోమని బెదిరించాడని సమాచారం. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నిలదీయంతో వారిపై కూడా దూసురుగా ప్రవర్తించాడు. పాఠశాల యాజమాన్యం. ఈ విషయాన్ని పట్నం మాణిక్యం, పట్నం రవితేజ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి పట్నం మాణిక్యం యువసేన నాయకులు పాఠశాలకు పంపించి పాఠశాల యాజమాన్యాన్ని మందలించారు. ఇంకోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోని పట్నం మాణిక్యం యువసేన నాయకులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్ష కేంద్రంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం, మార్చి 26, (నినాదం న్యూస్):
పదో తరగతి పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిక్కాబజార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇందిరానగర్‌లలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచా



లన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రహరీ గోడ చుట్టూ భద్రతా సిబ్బంది పహారా కాయాలని, అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# అక్రమార్జనకు తెరలేపిన తొర్రూరు ఎక్సైజ్ అధికారి

- సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న వైనం
- తొర్రూరు ఎక్సైజ్ అధికారికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో పలు అనుమానాలు
- సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకోవడంలో చూపించిన శ్రద్ధ గుడుంబా, బెల్టుషాపులను అరికట్టడంలో లేదేం...?
- గుడుంబా, బెల్ట్ షాపులను అరికట్టాలని మహిళల వేడుకోలు

**తొర్రూరు, మార్చి 26 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎన్నికల కోడ్‌లో భాగంగా సీజ్ చేసి స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచిన మద్యాన్ని సోమవారం రాత్రి 7 గంటల సమయంలో తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయం దగ్గర ఆటోను నిలిపి మద్యం కాటన్‌లను లోడ్ చేస్తుండగా కొందరు విలేకరులు పక్కనే ఉండి ఫోటోలు వీడియోలు తీసి.. ఎక్సైజ్ అధికారులు పట్టణ కేంద్రంలోని ఓ వైన్‌షాపుకు తరలిస్తుండగా ఫోటోలు వీడియోలు తీసిన కొందరు ఆటోను వెంబడించగా.. పట్టణ కేంద్రంలోని ఓ వైన్ షాపు దగ్గర నిలిపి ఆ వైన్ షాపుకు మద్యాన్ని ఇస్తున్న క్రమంలో ఆ మద్యం షాపు ముందు మళ్ళీ వీడియోలు ఫోటోలు తీస్తుండగా ఆ మద్యం షాపు నిర్వాహకుడు మాకు ఈ మధ్యనికి ఎలాంటి సంబంధం లేదు మాకు ఈ మధ్యం వద్దు అంటూ ఆటోను వెళ్లి పొమ్మనడం గమనార్హం. ఫోటోలు వీడియోలు తీసిన కొందరు విలేకరులు ఆ అధికారితో మాట్లాడి ఒప్పందం కుదుర్చుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి... ఎక్సైజ్ అధికారి మద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకున్నట్లు ఇతర జర్నలిస్టులకు తెలియగా ఈ విషయంపై పలువురు జర్నలిస్టులు పలుమార్లు ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేసినా కనీసం స్పందించకపోవడంతో విషయాన్ని సమాచార మాధ్యమాలలో ఫార్వర్డ్ చేసి ఉదయమే ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి పలుమార్లు ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేసిన స్పందించకుండా కనీసం కార్యాలయానికి కూడా రాకుండా దాటవేత ధోరణి అవలంబించడంపై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా ఈ విషయాలన్నీ స్థానిక వాట్సాప్ గ్రూపులలో చెక్కర్లు కొడుతుండగా... ఒక పత్రిక విలేఖరికి మాత్రమే డిస్పాచ్ చేస్తున్నట్లు వార్తను రాయించుకోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోంది...! డిస్పాచ్ చేయడం కోసం ఒక ఎక్సైజ్ అధికారి సమయం కాని సమయంలో తీసుకువెళ్లి డిస్పాచ్ చేసే నిబంధనలు అంటూ ఉన్నాయా....? లేక ఇతర అధికారుల సమక్షంలో డిస్పాస్ చేసే నిబంధనలు ఉన్నాయో ఆ ఎక్సైజ్ అధికారికి తెలియదా అని పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. ఎక్సైజ్ సీఐ భాస్కరరావు సెలవు మీద ఉండగా, హెూలీ పండుగ అధునగా చూసుకొని, ఓ ఆటోలో రాత్రి 7 గంటల సమయంలో అమ్ముకోవాల్సిన అవసరమేమొచ్చిందని అనేకమంది అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు.




తొర్రూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో తూతూ మంత్రంగా జరిగిన తనిఖీలలో పట్టుబడ్డ మద్యాన్ని సమయం కాని సమయంలో అమ్ముకోవడం పట్ల ఆంతర్యం ఏమిటని పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. సీజ్ చేసిన మద్యాన్ని అమ్ముకోవడంలో చూపించిన శ్రద్ధ గుడుంబా మరియు బెల్ట్ షాపుల నియంత్రణలో ఎక్సైజ్ అధికారులు చూపించడం లేదు ఎందుకని పట్టణంలోని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయం లోని అధికారులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల సమగ్ర విచారణ జరిపించి. . తొర్రూరులో విచ్చలవిడిగా కొనసాగుతున్న గుడుంబా బెల్టు షాపులను నియంత్రించాలని పట్టణ కేంద్రంలోని మేధావులు యువకులు మహిళలు పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఫణిగిరి గుట్టమీద 70 వేల రూపాయలతో మరమ్మతులు

- ఆర్కే యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్



**తుంగతుర్తి, మార్చి 26 (నినాదం న్యూస్)**
పణిగిరి శ్రీ రామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫణిగిరి గుట్టమీద రాముల వారి గుడి అభివృద్ధి కోసం 70 వేల రూపాయలతో మరమ్మతులు ఆర్కేయువ భారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ గుడిలో ఎలెక్ట్రిక్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ రెండో భద్రాద్రిగా పిలవబడే ఈ రామచంద్రస్వామీ యొక్క రామాలయానికి పూర్వం నుంచి ఎంతో చరిత్ర ఉందని గతంలో చుట్టుపక్కన ఉన్న మండలాలు,గ్రామాల నుంచి భారీ ఎత్తున వచ్చే ప్రజలతో ఈ రామాలయంలో బ్రహ్మోత్సవాలకి భారీ స్పందన ఉండేదని కానీ ఇప్పుడు రోజు రోజుకు రామాలయం ప్రాధాన్యత తగ్గుతుందన్నారు. అలా జరగకుండా భవిష్యత్తులో రామాలయం అభివృద్ధి కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి హిందూ సంఘాలు అందరు కలిసి రెండో భద్రాద్రిగా పిలవబడే ఈ రామాలయాన్ని అయోధ్య రామ మందిరం ఏ విధంగా అయితే హిందువులందరూ కలిసి ఒక గొప్ప దివ్యమైన,భవ్యమైన రామ మందిరాన్ని ఎలా నిర్మించారో అదేవిధంగా ఈ గుడి అభివృద్ధికి పర్యాటక దైవ క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు హిందూ బంధువులందరూ భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ, బీజేవైఎం మండల అధ్యక్షులు పడమటింటి గిరి ప్రసాద్, కన్నెబోయిన రాములు, బొబ్బలి మహేష్‌ల సలహాలతో ఈ ఆలయ అభివృద్ధి కార్యక్రమం చేశానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో పార్టీలో చేరిన గ్రామీణ వైద్యులు..



**పరకాల, మార్చి 26 (నినాదం న్యూస్)**
పరకాల మండల గ్రామీణ వైద్యులు పిఎంపీ,ఆర్ఎంపీ అసోసియేషన్ నాయకులు మంగళవారం పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో మండల అధ్యక్షులు దొమ్మటి బాబు ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పిఎంపీ సంఘ మండల నాయకులను ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, నాగరాజు, పరమేష్,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేయండి

**నల్గొండ బ్యూరో, మార్చి 26 (నినాదం న్యూస్)**
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే అని, కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. పలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయొద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో నైతిక ఓటింగ్ పై నాగార్జున కళాశాల మైదానం నుండి స్థానిక గడియారం సెంటర్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె స్థానిక గడియారం సెంటర్లో మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హెూమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని, హెూమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్- 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో



దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీసులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్న ఈ 5 కే రన్ కు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ పుల్లారావు, డి ఎస్ డి ఓ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించినందుకు ఐటిఐ కళాశాలను సీల్ చేసిన మున్సిపల్ అధికారులు



**మిర్యాలగూడ, మార్చి 26 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో శ్రీనివాసనగర్ కాలనీలోని నాగేంద్ర ప్రారిశ్రామిక శిక్షణ కేంద్రం(ఐటీసి) యాజమాన్యం ఆస్తిపన్ను చెల్లించక పోవడంతో కేంద్రాన్ని మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ ఆధ్వర్యంలో మునిసిపల్ రెవిన్యూ అధికారులు కేంద్రాన్ని సీజ్ చేశారు. ఐటీసి సుమారు రూ.2,86,392లు బకాయి ఉండగా ప్రభుత్వం వడ్డీ రాయితీ వల్ల రూ.93,564లు మాఫీ ఉంటుందని రూ.1,92,828లు చెల్లించాల్సి ఉంటుందని చెప్పిన కేంద్రం యాజమాన్యం వినకపోవడంతో కేంద్రానికి తాళాలు వేశామని కమీషనర్ తెలిపారు. భారీ బకాయిలున్న వారికి రెడ్ నోటీసులు ఇచ్చిన అనంతరం చెల్లించక పోవడంతో సీజ్ చేస్తున్నామని తెలిపారు. బకాయిదారులకు గౌరవంగా నోటీసులు ఇచ్చిన తర్వాతనే సీలు వేస్తున్నామని కమీషనర్ తెలిపారు. పన్నులు చెల్లించేందుకు బకాయిదారులు ముందుకు రావాలని, సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రాకేష్, రవి లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ అందించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పిఓ, ఏపిఓలకు శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. ఎన్నికల సందర్భంగా పి ఓ, ఏపీ ఓ ల మొదటి రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు 5664 సిబ్బందిని ఎంపిక చేసామని పేర్కొన్నారు. శిక్షణకు తప్పక హాజరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లత, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ 2వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య**

**తొర్రూరు, మార్చి 26 (నినాదం న్యూస్)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మంగళవారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలం కార్మికుల హక్కుల ను పరిరక్షించడానికి అనునిత్యం కృషి చేస్తున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. మార్చి 28 వ తేది గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో జర్నలిస్ట్ బందగి స్వయం ఉల్లాఖన్ ప్రాంగణంలో నిర్వహించే రెండవ మహాసభను కలం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ జిల్లా మహాసభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, ఐఎఫ్డబ్ల్యూజె జాతీయ కార్యదర్శి పీ. ఆనందం,



తదితర ముఖ్య రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ మహాసభలో అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకత్వం చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పొడగంటి శేఖర్, పున్నం సారయ్య, కటకం రమేష్, పల్లె దేవేందర్, వేర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

**పరకాల, మార్చి 26 (నినాదం న్యూస్)**



పరకాల మండలం కామారెడ్డిపల్లి, పోచారం, వెల్లంపల్లి గ్రామాల నర్సరీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్‌తో కలిసి సందర్శిండం జరిగింది. నర్సరీ లలో కొన్ని బ్యాగులు ఖాళీ గా ఉన్నందున వెంటనే గ్రామ ప్రజలకు అవసరపడే నారు తెచ్చి నాటాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కామారెడ్డి పల్లి అంగన్వాడీ సెంటర్ తనఖీ చేయగా సెంటర్ కు మిషన్ భగీరథ కనెక్షన్ లేదని టీచర్ తెలుపగా వెంటనే ఆర్.డబ్ల్యు.యస్ ఏ.ఈ తో మాట్లాడి కనెక్షన్ ఇవ్వ వలసినదిగా చెప్పడం జరిగింది. అనంతరం కామారెడ్డిపల్లి యస్.సి కాలనీ లో నీటి ఎద్దడి నివారణకు ప్రజలతొ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజకుమారి, ఆర్ డబ్ల్యు యస్ ఏఈ రమణ మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచర్ లు పాల్గొన్నారు.

## కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**పరకాల, మార్చి 26 (నినాదం న్యూస్)**
పరకాల పురపాలక సంఘం పదో వార్డు పరిధికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ. పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను. స్థానిక కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్. ఆధ్వర్యంలో కారు దిగి కాంగ్రెస్ గూటిలో చేరడం జరిగింది.. మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి స్వగృహం నందు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. . పార్టీలో.చేరిన వారిలో బి. ఆర్. యస్.పార్టీ వార్డు ప్రధాన కార్యదర్శి దోర్నాల కుమార్, ఉపాధ్యక్షులు మామిడి వెంకటేష్, సీనియర్ నాయకులు దుప్పటి సదయ్య,



లడే రామారావు,తోట రమేష్, యూత్ నాయకులు వంతడుపుల రామకృష్ణ, జిల్లెల్ల సాయికుమార్, సయ్యద్ జహీర్,పసుల ఆశిష్ దీపక్ తదితరులు. కాంగ్రెస్ గూటిలో చేరడం జరిగింది.

## బెజ్జం వెంకన్న కుటుంబానికి ఆర్థికసాయం



**కేసముద్రం, మార్చి 26 (నినాదం న్యూస్)**
2005- 2006 కేసముద్రం విలేజ్ హై స్కూల్ పదవ తరగతి దోస్తులు.. తమ తోటి మిత్రులు బెజ్జం రజిత ..తండ్రి బెజ్జం వెంకన్న స్వర్గస్తులైనారు కావున.. వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మిత్రులు గుండు శ్రీకాంత్ అల్వాల కుమార్, భూక్య రాము, బైరబోయిన అశోక్, మంద్రజ్ అశోక్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు

**చింతపల్లి, మార్చి 26 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారి అలంపల్లి సంతోష్ , జయశ్రీ దంపతులు కేంద్రంలోని చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. అనంతరం సిడిపిఓ లావణ్య కుమారి, సూపర్వైజర్ సుగుణ , లు చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు గోవిందు అంజలి, వనం పద్మావతి, సుంకోజు పద్మావతి, హెల్పర్ సల్మా బేగం, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి క్లాస్మేట్ మిత్రుడికి ఆర్థికసాయం

- బాల్య మిత్రునికి స్నేహితుల చేయూత
- 2002-2003 పదవ తరగతి విద్యార్థులు

**కేసముద్రం, మార్చి 26 (నినాదం న్యూస్)**



కేసముద్రం మండలం ధన్నసరి గ్రామానికి చెందిన కొండా నాగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగయ్య ఆరోగ్య పరిస్థితిపై కేసముద్రం స్టేషన్ జడ్పీపిఎస్ఎస్ 2002-03 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులైన నాగయ్య మిత్రులు స్పందించారు. ఈ మేరకు కొంత మంది క్లాస్మేట్స్ మిత్రుల దగ్గర సేకరించిన డబ్బులను మంగళవారం నాడు వైద్య ఖర్చుల నిమిత్తం బాల్య మిత్రుడికి రూ.20 వేయిలను అందజేసి మనో ధైర్యం కల్పిస్తూ గుండె ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, భూక్య వాల్య, కొడారి నాగేంద్ర బాబు, భూక్య బాలు, కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ఘనంగా తెలుగు మహిళల అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నల్గొండ బ్యూరో, మార్చి 26 (నినాదం న్యూస్)**
నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు మహిళలు అమెరికాలోని డల్లాస్ నగరంలో గల 'ఫ్రిస్కోలో మంగళవారం 'వేట ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ హైస్కూల్‌ల అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫ్రిస్కో సిటీ కౌన్సిల్ ప్రొటెం మేయర్ జోన్ కీటింగ్‌తోపాటు టెక్ లీడర్ ఏమీ జుబ్లెన్స్కి, అంబికా దద్వాల్‌లు హాజరై ప్రస్తుత సమాజంలో మహిళల పాత్రపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. తెలుగు సంస్కృతి చాలా గొప్పదని, తెలుగు మహిళలు డల్లాస్ నగరంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలుగు మహిళలు అమెరికాలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. అమెరికా అభివృద్ధిలో తెలుగు మహిళలు పాలుపంచుకోవడం గొప్ప విషయమన్నారు. "తెలుగు మహిళల కోట, స్త్రీ ప్రగతి పథమే బాట" అనే నినాదంతో కేవలం తెలుగు మహిళల కోసం "మహిళా సాధికారతే" లక్ష్యంగా తెలుగు నేలకు చెందిన ర్యాప్సీరెడి హనుమాండ్ల "ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) అనే సంస్థను 2019లో ఉత్తర అమెరికాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వేటా ముఖ్య లక్ష్యాలు స్త్రీలకు సరైన నైపుణ్యాలను అందించడం, సాధికారత, శక్తినివ్వడం, జ్ఞానోదయం చేయడం, తద్వారా వారు సమాజానికి సానుకూల సహకారం అందించడం, మహిళా నాయకత్వ శక్తిని ప్రపంచానికి తెలియచేసేందుకు ఇది వేదికగా పనిచేస్తుండడం గొప్ప విషయమన్నారు. అత్యుత్తమ సమాజ సేవకు గాను సురోమా సిన్హా మెర్సీ స్ట్రిక్ల్యాండ్‌లకు ఆదర్శప్రాయమైన సేవా పురస్కారాలు అందించడం జరిగింది. కాగా ప్రముఖ తెలుగు ప్లేబ్యాక్ సింగర్ సుమంగళి, లంక



శ్రీకాంత్‌లు తమ పాటలతో ప్రేక్షకులను ఆనందింపచేశారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ప్రతిమారెడ్డి, ఆర్గనైజర్ కల్లూరి శైలజ, వేటా డల్లాస్ టీం సభ్యులు నవ్యస్మృతిరెడ్డి, గాయత్రి, మాధవి, ప్రశాంతి, జ్యోస్న, రేఖ, వంక రత్నమాల, సునీత, విశ్వా వేమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి

- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మార్చి 26 (నినాదం న్యూస్)**
లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన గదిలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు(పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)ల ర్యాండమైజెషన్ నిర్వహించారు. రిజర్వ్ సిబ్బందిని కలుపుకుని జిల్లా పరిధిలోని మొత్తం 9490 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ జరిపారు. వీరిలో 2368 పీ.ఓలు,2377 మంది, ఏ.పీ.ఓ లు ,4745 మంది ఓ.పీ.ఓలు ఉన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ విధుల కు నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.0 ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియకు రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్డిఏ నాగిరెడ్డి, డీఈఓ బిక్షపతి తదితరులు హాజరయ్యారు.

## రజక సొసైటీలను ప్రతి డివిజన్, విలేజి మండలాలలో కూడా ఏర్పాటు చేయాలి

- కంచర్ల కుమారస్వామి జిల్లా కార్యదర్శి




**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, హనుమకొండ జిల్లా 56 డివిజన్ గోపాలపురం ప్రైవేట్ బిల్డింగ్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ రజక సహకార సంఘాలను ప్రతి డివిజన్ పరిధిలో సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలని, ఇప్పటికే ఉన్నటువంటి సొసైటీలను వెంటనే హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం బిసి అభివృద్ధి కార్యాలయంలో రెన్యువల్ కోసం దరఖాస్తు చేయాలని పిలుపునిచ్చారు. 2024 సం. రజక వృత్తిదారుల సంఘం సభ్యత్వాన్ని కూడా రెన్యువల్ చేసుకోవాలని ఆయన అన్నారు. రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం కూడా కల్పించాలని, 50 ఏళ్లు పైబడిన వారికి ప్రతి ఒక్కరికి మూడు వేల రూపాయలు పించిన ఇవ్వాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వృత్తిదాల సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి మానస, రాయరాకుల సబిత,కాలనీ వాసులు పాశం పద్మ, గుడెల్లి పావని, రాయరాకుల హోలియా, భవాని, రాజేశ్వరి, స్వరూప, ఉపేంద్ర, మామిళ్ల యాదమ్మ, అనిత, వీరలక్ష్మి, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి...

- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 26 (నినాదం న్యూస్)**
భూపాలపల్లి లో యోధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో కాటారం మండల గుండ్రాత్ పల్లి గ్రామానికి గజ్జల సమ్మయ్య, గజ్జల రజిత కు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగ వారిని మరియు మంథని నియోజకవర్గ పలువురి రోగులను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేల చూడాలని సూచించారు. వారి వెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి - రమేష్, తదితరులు ఉన్నారు.

# నల్గొండ జిల్లాలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్గొండ బ్యూరో, మార్చి 26 (నినాదం న్యూస్)**
గ్రామీణ ప్రాంతాలతో పాటు, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు .నల్గొండ జిల్లాలో తాగునీటిని సరఫరా చేసే పథకాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేదని అన్నారు. అవసరమైన చోట చేతి పంపుల మరమ్మతు తో పాటు,అత్యవసరమైన చోట టాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, తాగునీటిపై ఎప్పటికప్పుడు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో సమీక్షిస్తున్నామని తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు, మిషన్ భగీరథ, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తాగునీటిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ముందుగా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వివరిస్తూ 2023- 24 యాసంగి లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను, జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 5 లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు రావచ్చని అంచనా వేసినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు ,ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు ,తూకం యంత్రాలు అన్నింటిని సిద్ధం చేశామని, అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి కొనుగోలు చేసే ప్రాంతాలతో పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను సైతం గుర్తించడం జరిగిందని ,175 ఐకెపి ఆధ్వర్యంలో,180 పి ఏ సి ఎస్ ద్వారా, 15 రైతు ఉత్పత్తి దారుల కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈనెల 27న ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. 2023 వానాకాలం కష్టం మిల్లింగ్ రైస్(సి ఎం ఆర్) మిల్లింగ్ కు సంబంధించి రైస్ మిల్లర్లతో తరచూ సమావేశాలు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్ ను పూర్తి చేస్తామని వెల్లడించారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ గుర్తించిన చోట 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాల షెడ్యూల్ ను తయారు చేయాలని, అన్ని కేంద్రాలకు ఇన్చార్జిలను గుర్తించడంతోపాటు, ఎక్కడెక్కడ ప్రారంభిస్తున్నారో ప్రాంతాలతో సహా, నివేదిక రూపొందించాలని ఆదేశించారు.2023 వానాకాలం సీఎంఆర్ ను వేగవంతం చేయాలని, మిల్లర్లు వెంటనే సీఎంఆర్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తాగునీటి సరఫరాను సమీక్షిస్తూ ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని,ఇందుకు సంబంధించి పక్కగా నిర్వహణ ప్రణాళికను రూపొందించుకోవాలని, రానున్న 10 రోజులపాటు, ప్రతిరోజు మండల స్థాయి అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ లేదా టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తాగునీటిని సమీక్షించాలని, అన్ని మేజర్, మైనర్ తాగునీటి రిజర్వాయర్ల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, గ్రామాలు, పట్టణాలలో తాగునీటి పరిస్థితిని క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించడమే కాకుండా, తాగునీటికి ఏలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుని సక్రమంగా తాగునీటిని సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్,, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈఓ రేణుకరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

## పోస్టల్ హెూమ్ ఓటింగ్ సన్నాహక చర్యలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ఓటర్లు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ తోపాటు పోలింగ్ సిబ్బంది, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే ప్రక్రియ పకడ్బందీగా జరిగేందుకు మంగళవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ బ్యాలెట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ హెూమ్ ఓటింగ్ ఎవరికి ఇవ్వాలి, పోస్టల్ బ్యాలెట్ ఎవరికి వస్తుంది అనేది అధికారులకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 85 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతుందని అందుకు సంబంధిత ఓటర్లకు ఫారం 12డి ఇవ్వాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు అనుగుణంగా ఎన్నికల రోజు కంటే ముందే గుర్తించిన హెూమ్ ఓటర్ల ఇంటికి వెళ్ళి ఓటింగ్ వేయించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈ ప్రక్రియలో పాల్గొనే డ్రైవర్లు, కండక్టర్లు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, సర్వీస్ ఓటర్లకు ఫారం 12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేశన్ సెంటర్లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన లేకపోవడం చేత పోస్టల్ బ్యాలెట్ లు కొన్ని చెల్లకుండ ఉంటున్నాయని ఈసారి ఒక్క ఓటు కూడా చెల్లని ఓటు పడకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. వయస్సు పైబడి అరోగ్యం సహకరించక, దివ్యంగులు పోలింగ్ స్టేషన్ వరకు నడవలేక, లేదా ఎన్నికల విధులు నిర్వహిస్తూ పోలింగ్ స్టేషన్ వెళ్లి ఓటు వేయలేని పరిస్థితిలో ఒక్క ఓటరు మిగిలిపోవద్దని సూచించారు. దీనికొరకు పకడ్బందీగా ఓటర్లను గుర్తించడం వారికి ఫారం 12 లేదా 12 డి అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సురేష్, తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తిరుమల మహేశ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**



తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్, ప్రముఖ బిల్డర్ తిరుమల మహేశ్ సోమవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి, ప్రణాళిక సంఘం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సీఎంను కలిశారు. తిరుమల మహేశ్ చేస్తున్న ఎన్నో సామాజిక సేవలను సీఎంకు చిన్నారెడ్డి వివరించారు. దీంతో సీఎం కాంగ్రెస్ పార్టీలోకి తిరుమల మహేశ్ ను ఆహ్వానించారు. వనపర్తి తో పరిచయాలు ఉన్న సీఎం తిరుమల మహేశ్ ను ఆప్యాయంగా పలుకరించారు.త్వరలో వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి నాయకత్వం లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీప్ దాస్ మున్సి సమక్షంలో తిరుమల మహేశ్ తన అనుచరులతో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బీసీ సామాజిక వర్గంలో బలమైన నేతగా తిరుమల మహేశ్ కు మంచి పేరుంది.

## శ్రీవరసిద్ధి వినాయక దేవాలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**మిర్యాలగూడ, మార్చి 26 (నినాదం న్యూస్)**



శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం విద్యానగర్ లో వేంచేసియున్న శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు మంగళవారం స్వామివారి దేవాలయంలో మంటప పూజలు. లక్ష్మీ గణపతి, రుద్రహోమములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు కాటేపల్లి నరసింహమూర్తి ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ గార్ల పర్యవేక్షణలో ఈ వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించినట్లు వారు తెలిపారు. అలాగే బుధవారం ఉదయం 11 గంటలకు శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి కళ్యాణంతో బ్రహ్మోత్సవ కార్యక్రమంలో ముగింపు కాగలవు...కావున రేపు జరగబోయే స్వామి వారి కళ్యాణానికి అశేష జనవాహిని కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని తరించవలసినదిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్వయంపాకుల విశ్వనాథ ప్రసాద్, విశ్వనాథ శాస్త్రి, అభ్యపూడి హరిరామ శర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, వారణాసి ఆంజనేయులు, సూలూరి శివ సుబ్రహ్మణ్యం, కాటేపల్లి కృష్ణమోహన్ శర్మ, శ్రీనివాస శర్మ, హరి సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నీటి లీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలి

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
నీటి లీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయం లో వేసవి లో నీటి ఎద్దడి ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో కమీషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ చివరి ప్రాంతం వరకు నీటి సరఫరా జరగాలని,ట్రయల్ అండ్ ఎర్రర్ లో భాగంగా సమస్య పరిష్కరించాలని, కొత్త ప్రాంతాల్లో నీటి సరఫరా కు వాల్వ్ ల బిగింపు జరగాలని అన్నారు.లీకేజీలు ఏర్పడడానికి కారణాలు ఏమిటని అడుగగా అందుకు అధికారులు బదులిస్తూ నీటి (ప్రెస్సర్ )ఒత్తిడి తో పాటు పాత లైన్లు, వివిధ అవసరాలకోసం రోడ్ లు తవ్వడం వల్ల ప్రదానంగా ఏర్పడుతున్నాయని తెలిపారు. నీటి సరఫరా లో అవాంతరాలు ఏర్పడితే ముందస్తుగా ప్రత్యామ్యాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని కమీషనర్ అన్నారు. బల్దియా వ్యాప్తంగా హన్మకొండ పరిధిలో 25, వరంగల్ పరిధిలో 25 ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో 50 చలి వెంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్ ల వారిగా తయారు చేసిన మైక్రో ప్లాన్ పై కమీషనర్ సమీక్ష నిర్వహించారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో నీటి సరఫరా పరంగా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, చేతి పంపులు, బోర్ల మరమ్మతులకు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారి చే కొనసాగాలని, నగర వ్యాప్తంగా నీటి సరఫరా సమస్య గల ప్రాంతాలలో నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు బి ఎల్ శ్రీనివాస రావు, రాజయ్య, సంజయ్ కుమార్, శ్రీనివాస్, డి ఈ లు సారంగం, రవికుమార్, రవి కిరణ్, రంగా రావు ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి

**కేసముద్రం, మార్చి 26 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండల కేంద్రంలోని బిచ్య నాయక్ తండా లో జరుగుతున్నటువంటి



దుర్గామ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఈ దుర్గామ్మ ఉత్సవాల్లో కేసముద్రం మండల కేంద్రానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారి వెంకన్న, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, బాలు, మండల యూత్ నాయకులు మరియు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తాను

- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
ఒకసారి అవకాశం ఇవ్వండి ప్రధాని మోడీ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ ను అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ అన్నారు బీజేపీ వనపర్తి అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మరొకసారి మోడీ ప్రభుత్వం లక్ష్యంగా బిజెపి లక్ష్యమైన 400 సీట్లలో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఉండేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని, బిజెపి గెలిస్తే దేవరకొండ గద్వాల రైల్వే లైను సాధిస్తానని, వనపర్తి పట్టణం మీదుగా జాతీయ రహదారి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు యువతకు ఉపాధి లక్ష్యంగా మోడీ ఆశీస్సులతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు పి రాములు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా శాసన సభ్యునిగా మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ఎక్కడ కూడా ఒక రూపాయి కొరకు చేయి చాచలేదని అవినీతికి ఆస్కారం లేని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేశానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశ సేవ చేయడానికి పోతుగంటి భరత్ ప్రసాద్ మీ ముందుకు వస్తున్నారని పెద్ద మనసుతో అందరూ దీవించి పార్లమెంటు సభ్యునిగా అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ 6 గ్యారంటీల మాటున 420 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు కష్టాలు వస్తాయని, అవినీతి రాజ్యమేలుతుందని, నిన్న హైదరాబాదులో హెూలీ పండుగ సందర్భంగా హెూలీ ఆడుతున్న బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఒక వర్గం వారు అకారణంగా దాడి చేయడం కాంగ్రెస్ సంస్కృతిని గుర్తు చేస్తుందని హైదరాబాదు నియోజకవర్గంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత గెలుస్తున్నారని అక్కసుతో కాంగ్రెస్ అండతో మజిలీస్ గుండాల దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని ఈ దాడికి ప్రతిఫలం రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధివైపు అడుగులు వేయాలని అశాంతికి కారణమైన వారిని వారిపై చర్య తీసుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి డి సి సి బి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు మంగ్యా నాయక్



గద్వాల జిల్లా అధ్యక్షులు పి రామచంద్రారెడ్డి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎలేని సుధాకర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి డా. ఏ. రాజ వర్ధన్ రెడ్డి మున్నూరు రవీందర్ మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బి శ్రీశైలం జ్యోతి రమణ అక్కల రామన్ గౌడ్ కే మాధవరెడ్డి కుమారస్వామి సీతారాములు వెంకటేశ్వర్ రెడ్డి సుమిత్రమ్మ గౌన్ హేమారెడ్డి బాశెట్టి శ్రీనివాసులు విష్ణువర్ధన్ రెడ్డి చిత్తారి ప్రభాకర్ దాసరాజు ప్రవీణ్ బచ్చు రాము పెద్దిరాజు చెన్నయ్య మనివర్ధన్ గౌర్ల బాబురావు బోయల రాము బుచ్చిబాబు గౌడ్ రాజశేఖర్ గౌడ్ అశ్విని రాధ కల్పన కదిరే మధు కొమ్ము సామేలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో 409 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల, మార్చి 26 (నినాదం న్యూస్)**

జిల్లాలో 409 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తననియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతలననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపోందించు కోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి మౌలిక ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్ఫాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం




కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా మాట్లాడుతూ, జిల్లాలో 409 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ఐకేపి 133, పాక్స్ 275, మెప్మా ఒకటి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సి.ఎస్. త్రాగునీటి పై సమీక్ష నిర్వహిస్తూ, వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్ల చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షించాలని, ప్రజలకు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నుయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రాగునీటి పై మాట్లాడుతూ, జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళకలు చేపట్టామని, 448.36 లక్షలతో వివిధ పనులు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 3975 బోర్ వెల్స్ ఉండగా, 764 మరమ్మత్తులు చేపడుతున్నామని, 739 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. 191 పైప్ లైన్ రిపేర్ గాను 163 పూర్తి అయ్యాయని, 161 పంపు సెట్స్ మరమ్మతులకు గాను 149 పూర్తి అయ్యాయని తెలిపారు. కొత్తగా 371 మంజూరు కాగా 158 పనులు పూర్తి చేశామని, మిగతా 213 పనులు పురో గతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డి ఆర్ డి ఓ సంపత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఇంట్రా ఈ ఈ, గ్రిడ్ ఈ ఈ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు

**జమ్మికుంట, మార్చి 26 (నినాదం న్యూస్)**

జమ్మికుంట పట్టణంలో అజాగ్రత్తగా ఆటో నడుపుతూ ద్విచక్ర వాహనంపై వస్తున్న దంపతులను ఢీకొట్టడంతో తమకు గాయాలైనట్లు గాయపడిన సుంకిత భవాని అనే వివాహిత మహిళ ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సోమవారం రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో సుంకిత భవాని తన భర్త అనిల్ తో కలిసి తమకున్న ద్విచక్ర వాహనం ఏపీ ఏఎం 8652 పై జమ్మికుంట పట్టణానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో గౌతమి హాస్టల్ వద్ద కోరపల్లి నుండి జమ్మికుంట వస్తున్న ఆటో నెంబర్ ఏపీ 15 టి సి 7190 గల ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా ఆటో నడిపి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో గాయాలైనట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నేడు జగిత్యాలలో 5కే రన్

**జగిత్యాల, మార్చి 26 (నినాదం న్యూస్)**

జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు ఓటరు అవగాహన సదస్సులో భాగంగా ఓటర్లను చైతన్యవంతులు చేయుటకు జగిత్యాల పట్టణంలో బుధవారం ఉదయం 6 గంటలకు స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి 5 కె రన్ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యువకులు, యువజన సంఘాల నాయకులు, పి డి, పి ఈ టి క్రీడాకారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్ని వర్గాల ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కోరుకంటి రవికుమార్ సూచించారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**జగిత్యాల, మార్చి 26 (నినాదం న్యూస్)**

జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చ్ 2024 లో భాగంగా మంగళవారం ఐదవ రోజు భౌతిక శాస్త్రం 64 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 11396 విద్యార్థులకు గాను 11376 విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. 20 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.82 శాతం కాగా, సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన 03 పరీక్ష కేంద్రాలలో 269 విద్యార్థులకు గాను 249 మంది విద్యార్థులు హాజరైనారు. వీరి హాజరు శాతము 92.57 శాతం హాజరైనట్లు వెల్లడించారు. కాగా జిల్లా విద్యాధికారి 03 పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ 13 పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు వివరించారు. ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

## ఆర్ఎంపీ, పిఎంపీల రాష్ట్ర అధ్యక్షులు సమ్మయ్యకి ఘన సన్మానం

- ఆర్ఎంపీలు, పీఎంపీలు డాక్టర్లు కాదు
- ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే అందించాలి
- పేషెంట్లను ప్రభుత్వ హాస్పిటలకు మాత్రమే పంపించాలి
- ఆర్.ఎం.పి పిఎంపీల రాష్ట్ర అధ్యక్షులు సమ్మయ్య

**జమ్మికుంట, మార్చి 26 (నినాదం న్యూస్)**

ఆర్ఎంపీ, పిఎంపీల రాష్ట్ర అధ్యక్షుడు కూచన సమ్మయ్య మొదటిసారిగా రాష్ట్ర అధ్యక్షులు హోదాలో హుజురాబాద్ వచ్చిన సందర్భంగా హుజురాబాద్ ఆర్.ఎం.పి పి.ఎం.పి మండల అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి వారిని ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షున్ని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ గత 30 నుంచి 40 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటలు వైద్యం అందిస్తూ సేవ చేస్తున్న గొప్ప మానవత వాదులు ఆర్ఎంపీలు పీఎంపీ లు అని అన్నారు. మనకు సంబంధించిన సమస్యలు ఏదైనా ఉంటే అందరు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలనిఅందరికి ఐడి కార్డులు అందజేయనున్నామని తెలిపారు. త్వరలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ వైద్యుల సమావేశం




నిర్వహించనున్నామన్నారు దీనికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథి గా రానున్నట్లు తెలిపారు. ఆర్ఎమ్పి, పిఎమ్పిలు డాక్టర్ అని సంభోదించుకోవద్దన్నారుబోర్డులు, క్లినిక్ లు ఏర్పాటు చేయకూడదని ఆర్ఎంపీలు పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు.పేషెంట్ లను ప్రభుత్వ హాస్పిటల్ కి మాత్రమే రిఫర్ చేయాలని సూచించారు. క్వాలిఫైడ్ వైద్యులను గౌరవించాలని అందరికీ సూచించారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ సొల్లు మహేందర్, సంఘం నాయకులు మాధవ రెడ్డి, కూచన తిరుపతి,శ్రీనివాస్, సదానందం, దేవేందర్, మహేష్, రమేష్, భాస్కర్, నాగరాజు ప్రభాకర్, రాజు, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే లక్ష్యాలు నెరవేరుతాయి

- పడిపూజలో మొక్కులు తీర్చుకున్న వొడితల ప్రణవ్

**జమ్మికుంట, మార్చి 26 (నినాదం న్యూస్)**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా పడిపూజ మహోత్సవంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోడితల ప్రణవ్ అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమంలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజున పడిపూజ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక చింతన తోనే అనుకున్న లక్ష్యాలు కోరికలు నెరవేరుతాయని, మనిషి జీవితంలో తప్పకుండా భగవంతుని నామస్మరణ చేయడం జరుగుతుందన్నారు. అయ్యప్ప దీక్ష కఠినమైన నిర్ణయాలతో కూడుకొని ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను జరిగయని , మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలు నిర్వహించిన అయ్యప్ప కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి దీప



దూపా నైవేద్యాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, తాను ఏ స్థాయిలో ఉన్న జమ్మికుంట అయ్యప్పను మరవపోనని అన్నారు.ఈ పడి పూజ కార్యక్రమంలో బ్రహ్మ శ్రీ వెంకటేశ్వర్లు గురు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సిరిమల్లె జయేందర్, మామిడాల మనోహర్ ,అనుమాస రాజేందర్, ప్రతాప్ రెడ్డి,మిల్కురి తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ప్రభాకర్ రావు, ఇమ్మడి భాస్కర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

**కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్, మార్చి 26 (నినాదం న్యూస్)**

పార్లమెంట్ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా కరీంనగర్ లో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని నివేదికలొస్తున్నయ్. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై నన్ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నయ్. స్థానిక సమస్యలపైన ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు వాటి పరిష్కారంలో గత బీఆర్ఎస్ తోపాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి”అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పార్టీ నేతలను కోరారు. నరేంద్రమోదీ వర్సెస్ రాహుల్ గాంధీ గా పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని ఇదే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు.ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇంఛార్జిలతో బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిది సీహెచ్.విఠల్, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే,కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో



గెలిచే అవకాశం ఉంది. అన్ని సర్వే నివేదికలు ఇవే చెబుతున్నాయి. బీజేపీ గెలుపులో ప్రధాన భూమిక మీదే. పోలింగ్ నాటికి ప్రతి ఓటర్ ను 7 సార్లు కలవాలి. పోలింగ్ ఏజెంట్ల నియామకంపై దృష్టి సారించాలి.కరీంనగర్ లో సర్వే చేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఈసారి బీజేపీ గెలవాలని కోరుకుంటోంది. ఎందుకంటే కేంద్రంలో మోదీయే ఉండాలని భావిస్తున్నారు. దీనికితోడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్ల నిర్మాణ్ణానికి అత్యధిక నిధులు తెచ్చింది నేనే. ఈ విషయాన్ని ప్రజల్లో చర్చ ఉంది.ఇక కాంగ్రెస్ విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ అయ్యింది. ఎన్నికల తరువాత ఉద్యోగులకు జీతాలివ్వడమే గగనం కాబోతోంది. అప్పులకు వడ్డీ కట్టే పరిస్థితి లేదు. వీటితోపాటు ఎన్నికల హామీలు అమలు పెద్ద ఎత్తున నిధులు చాలా అవసరం. మోదీ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే తెలంగాణకు అవసరమైన నిధులు రాబట్టుకునే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.ముఖ్యంగా 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాలను ఊరూరా ప్రస్తావించండి బండి సంజయ్ ను గెలిపించాక మీ కోసం కొట్లాడిండు వందల కేసులు పెట్టినా, జైలుకు పోయినా వెరవలేదు పోరాడిండు బీజేపీ ప్రభుత్వాన్ని తీసుకురావా లనుకున్నడు కానీ దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈసారి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించి పోరాడే నాయకులకు అండగా ఉంటామనే సంకేతాలను పంపాలని కోరండి. ఈ విషయంపై ఇంటింటికీ ప్రచారం చేసేలా వాతావరణం ఏర్పరచండి.కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమక్కు రాజకీయాలను ప్రస్తావించాలి. పొన్నం, కేటీఆర్ ఒక్కటే. బండి సంజయ్ ను ఓడించడానికి ఇద్దరూ కలిసి కుట్రలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించాలన్నారు.

## మసీదులో రంజాన్ నెల మొత్తం ఉచితంగా చల్లని నీరు పంపిణీ

**కరీంనగర్, మార్చి 26 (నినాదం న్యూస్)**



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించే ముస్లింల సౌకర్యార్థం, నగరంలోని 72 మస్జిద్ లలో నెల రోజుల పాటు రంజాన్ మాసం మొత్తంలో ప్రతి రోజు 625 కూల్ క్యాన్ల నీరును ఉచితంగా అందించి ఉదారతను చాటుతున్నారు ఎంఐఎం నగర అధ్యక్షుడు తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్. ప్రతియేటా గణేష్ నిమజ్జనం రోజున రాజీవ్ చౌక్ లో జమ్జమ్ వెల్ఫేర్ సొసైటీ పేరిట నిమజ్జనం లో పాల్గొనే..నిమజ్జనం చూసేందుకు వచ్చే వేలాది హిందూ సోదర సోదరీమణులకు కూల్ వాటర్ బాటిల్స్, బాదం మిల్క్, లస్సీ, బటర్ మిల్క్, కూల్ డ్రింక్స్ వంటి శీతల పానీయాలను అందిస్తూ..గంగా జమున తెహజీబ్ ను రక్షించేందుకు.. దేశ ప్రజల మధ్య కొన్ని మతతత్వ శక్తిలు విద్వేషాలు నూరి పోస్తున్న తరుణంలో దేశంలోనే తొలిసారిగా హిందు ముస్లిం ఏక్తాకు చిహ్నంగా కరీంనగర్ కు గుర్తింపు తీసుకొచ్చి..అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. గత కొన్ని సంవత్సరాలుగా పవిత్ర రంజాన్ మాసంలో..దైవభీతి తో..నిష్ట తో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు వేసవికాలం దృష్ట్యా ఉపవాసం ముగింపు సమయంలో చల్లని నీటిని అందించాలనే దృఢ సంకల్పంతో నగర వ్యాప్తంగా 72 మస్జిద్ లలో ప్రతి రోజు 625 కూల్ క్యాన్ల చల్లని త్రాగునీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. నగర నలు మూలాల నాలుగు వాటర్ ప్లాంట్ ల నుండి సరఫరా చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ అల్లాహ్ మెప్పు కోసం, సేవాగుణం తో, సమాజంలో మరి కొందరికి స్ఫూర్తిగా నిలిచేందుకు మాత్రమే తాను ఈ కార్యక్రమాన్ని చేస్తున్నానని వెల్లడించారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ ల కోసం, ఎంఐఎం పార్టీ దేశ వ్యాప్తంగా అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రార్థనల్లో గుర్తు ఉంచుకొని దుఆ చేయాలని కోరారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసీని అందజేసిన వొడితల ప్రణవ్

- ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ లక్ష్యం
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**జమ్మికుంట, మార్చి 26 (నినాదం న్యూస్)**



హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన అకినపెల్లి రమేష్ కి ఆరోగ్యపరంగా సమస్యలు తలెత్తడంతో మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందించాలని హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ని సంసంప్రదించగా వైద్య ఖర్చుల నిమిత్తం బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రూ.1,00,000/- విలువగల ఎల్ ఓ సి ని అకినపల్లి రమేష్ కి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అందించారు.. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి మెరుగైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందులో ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రతి పేదవాడికి అండగా తను ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## జగిత్యాల క్లబ్ కార్యదర్శికి సన్మానం



**జగిత్యాల, మార్చి 26 (నినాదం న్యూస్)**

న్యాయవాది, డాక్యుమెంట్ రైటర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పుప్పాల అశోక్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో జగిత్యాల క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జగిత్యాల సీనియర్ డాక్యుమెంట్ రైటర్లు పలువురు అభినందించి శాలువతో సత్కరించారు. పట్టణంలోని ఐ ఎమ్ ఏ భవన్ వద్ద అశోక్ కు శుభాకాంక్షలు తెలియచేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుట్టు రమేష్ ,న్యాయవాది దామోదర్ రెడ్డి, శంకర్ రావు, మోహన్ రావు కడలి, రాజశేఖర్, రాజారామ్, చెట్టె శ్రీదర్, చిట్ల రవి, జె. ప్రవీణ్ రావు, వోద్దెపల్లి రవి, వినీల్, డి శ్రీనివాస్, హాబీబ్, షబ్బీర్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల లక్ష్యం

**జమ్మికుంట, మార్చి 26 (నినాదం న్యూస్)**



రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు భరోసా కల్పించడానికి మీకు అండగా మేము ఉన్నామంటూ ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసేడు గ్రామంలో ప్రజలకు భరోసా కల్పిస్తూ కేంద్ర పోలీస్ బలగాలతో పాటు స్థానిక పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ కిషోర్ మాట్లాడుతూ ప్రజలు రాబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా మేమున్నామని ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల నియమావళికి కట్టుబడి ప్రజలు ఉండాలని పోలీసువారికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి ప్రజలకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమ్మర్‌లో పచ్చిమామిడి డ్రింక్

సమ్మర్ సీజన్‌లో వేడి ఎక్కువగా ఉంటుంది. దీని కారణంగా శరీరం ఎక్కువగా అలిసిపోతుంది. వేడి వాతావరణంలో ఎక్కువగా డ్రింక్స్ తీసుకుంటాం. దీని వల్ల బాడీ డీహైడ్రేట్ అవ్వకుండా ఉంటుంది. అంతేకాదు, శరీరంలో నీటిలో కొరత వల్ల వచ్చే సమస్యలు తగ్గుతాయి. అలా కాకుండా ఉండాలంటే ఈ సీజన్‌లో పచ్చిమామిడితో ఓ డ్రింక్ చేయొచ్చు. పండిన మామిడి కంటే ఎక్కువ పచ్చిమామిడిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. షుగర్ ఉన్నవారు కూడా హ్యాపీగా తీసుకోవచ్చు. మరి దీనిని ఎలా చేయాలో తెలుసుకోండి.





**వేడి ఎక్కువైతే...** వేడి పెరిగినప్పుడు కడుపులో నొప్పి వస్తుంది. జీర్ణ సమస్యలు వస్తాయి. ఆకలి తగ్గుతుంది. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఎక్కువగా డ్రింక్స్ తీసుకోవాలి. ఇందుకోసం కూల్ డ్రింక్స్ కంటే ఇంట్లోనే హెల్దీ డ్రింక్స్ తయారు చేసుకోవచ్చు. అలాంటి వాటిలో పచ్చి మామిడి డ్రింక్ ఒకటి.

**కావాల్సిన పదార్థాలు...** ఇది ఎలాగూ మామిడి సీజన్. ఈ సీజన్ ఫ్రూట్‌ని తీసుకుని డ్రింక్‌ని హ్యాపీగా చేసుకుని తాగొచ్చు. ఎక్కువగా పులుపులేని మామిడికాయ తీసుకోండి. దీంతో పాటు అల్లం, పచ్చిమిర్చి, నిమ్మ, పుదీనా, ఉప్పు, పంచదార, ఐస్ అవసరం అవుతాయి.

**పచ్చిమామిడి...** పచ్చిమామిడిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పండిన మామిడి కంటే ఈ పచ్చి మామిడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉన్నాయి. వీటి వల్ల సీజనల్ సమస్యలు దూరమవుతాయి. గ్యాస్, అసిడిటీ సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, ఈలు హార్మోన్ల ఇన్‌బ్యాలెన్స్‌ని దూరం చేస్తాయి.

**ఎలా చేయాలి...** పచ్చిమామిడిని తొక్క తీసి చిన్న ముక్కలుగా కట్ చేయాలి. అల్లం, పచ్చిమామిడి, పచ్చిమిర్చి, పుదీనా వేసి మిక్సీ పట్టండి. తర్వాత ఇందులో నీరు పోయండి. చివరగా దానిని వపోసి రుచికి తగ్గట్టు ఉప్పు, పంచదార వేయండి. పై నుంచి కొద్దిగా నిమ్మరసం పిండి, పుదీనా ఆకులతో గార్నిష్ చేయండి.





## అవని

### క్యారెట్ అల్లం పచ్చడి



**కావలసిన పదార్థాలు:** నిలువుగా తరిగిన క్యారెట్, అల్లం ముక్కలు: ఒక కప్పు చొప్పున, కారం: అర కప్పు, పప్పుల నూనె: ఒక కప్పు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, సోంపు: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, పసుపు: ఒక టీస్పూన్.

**క్యారెట్ అల్లం పచ్చడి...** ముందుగా మెంతులు, జీలకర్ర, ఆవాలు, సోంపు వేయించి పొడిచేసి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో క్యారెట్, అల్లం ముక్కలు, ఉప్పు, కారం, పసుపు, నూనెతోపాటు ముందుగా సిద్ధంచేసి పెట్టుకున్న పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నాలుగు గంటలపాటు నాన బెడితే నోరూరించే క్యారెట్ అల్లం పచ్చడి సిద్ధం. గాలి చొరబడని సీసాలో నెలరోజులు నిల్వ ఉంటుంది.



# మినపప్పుతో ఫేస్‌ప్యాక్

## ముఖం మిలమిల మెరవడం ఖాయం..

అందంగా కనిపించేందుకు చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వాటిలో ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఫేస్‌ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖం కాంతివంతంగా, అందంగా మారుతుంది. అయితే, దీనిని మనం ఇంట్లోనే వేసుకోవచ్చు. ఇందుకోసం మినపప్పుతో ఫేస్‌ప్యాక్ ఎలా వేయాలో తెలుసుకోండి.

**కావాల్సిన పదార్థాలు..** పాలు మినపప్పు రోజ్ వాటర్, ఇవన్నీ కూడా చర్మానికి మేలు చేసేవే. కాబట్టి, వీటిని కలిపి ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మంపై మచ్చలు తగ్గుతాయి.

**మినపప్పు...** మినపప్పుని కేవలం ఇడ్లీ, దోశలకే కాదు.. ఇలా అందాన్ని పెంచేందుకు కూడా వాడొచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని వాడడం వల్ల చర్మం మెరస్తూ కనిపిస్తుంది. అదే విధంగా, దీంతో చర్మానికి సాగే గుణం వస్తుంది.

**పాలు...** పాలలో కూడా మంచి బ్యూటీ ఏజెంట్స్ ఉన్నాయి. ఇవి చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తాయి. వీటిని వాడడడం వల్ల చర్మం మృదువుగా, మెరుస్తుంటుంది. చర్మ కాంతిని పెంచడానికి ఈ మినపప్పు బాగా హెల్ప్ చేస్తుంది.

**రోజ్ వాటర్...** బ్యూటీ బెనిఫిట్స్‌ని అందించడరోల రోజ్ వాటర్ కూడా ముందుంటుంది. దీనిని వాడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. చర్మం మంచి రంగులో మెరుస్తుంది. చర్మ సమస్యల్ని దూరం చేయడంలో రోజ్ వాటర్ ముందుంటుంది.


**ఎలా తయారు చేయాలి...** ముందుగా ఓ స్పూన్ మినపప్పుని పాలలో నానబెట్టండి. ఇందుకోసం వేడి చేయని పాలు వాడడం మంచిది. ఇందులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే రోజ్‌వాటర్ కలిపి పేస్ట్ చేయండి. ముఖం క్లీన్ చేసుకున్నాక ఈ ప్యాక్‌ని అప్లై చేయండి. దీనికోసం మినపపిండిని కూడా వాడొచ్చు. ఆరిన తర్వాత నీటితో క్లీన్ చేయండి. వారానికి రెండు సార్లు చేస్తే ఆరోగ్యకరమైన మెరిసే చర్మం మీ సొంతం.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



## మార్కెట్

### గ్లోబల్ టెక్ జెయింట్ డెల్‌లో మలి దఫా కొలువుల కోత.. 6000 మందిపై వేటు..!



గ్లోబల్ టెక్ జెయింట్ డెల్ రెండేండ్లలో మలి దఫా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. సుమారు 6,000 మంది ఉద్యోగులను తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఏడాది క్రితం సుమారు 1.26 లక్షల మంది ఉద్యోగులు ఉండగా, గత నెల రెండో తేదీ నాటికి దాదాపు 1.20 లక్షల మందికి తగ్గిపోయింది. ఏయే విభాగాలను తొలగిస్తారన్న సంగతి బయటపెట్టలేదు. ఆర్థిక మాంద్యం ప్రభావాన్ని తగ్గించుకుని పొదుపు చర్యల్లో భాగంగా 2023లో 6,650 మంది ఉద్యోగులను ఇండ్లకు సాగనంపింది. రోజురోజుకు పర్సనల్ కంప్యూటర్లకు డిమాండ్ తగ్గుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా డెల్ యాజమాన్యం ఉద్యోగులను తగ్గిస్తున్నట్లు ఒక ఆంగ్ల దిన పత్రిక ఓ వార్తాకథనం ప్రచురించింది. మార్కెట్లో సవాళ్ల నేపథ్యంలో ఖర్చులు తగ్గించుకుని కంపెనీ పనితీరును క్రమబద్ధీకరించుకోవడంలో భాగంగా డెల్ ఉద్యోగులను తొలగిస్తున్నది. రెండేండ్లుగా పర్సనల్ కంప్యూటర్లకు డిమాండ్ తగ్గిపోయిందని డెల్ యాజమాన్యం పేర్కొంది. గతేడాది నాలుగో త్రైమాసికంలో రెవెన్యూ 11 శాతం తగ్గడమే దీనికి కారణం అని భావిస్తున్నది. ఉద్యోగుల తొలగింపుతోపాటు వివిధ రకాల పొదుపు వ్యూహాలను అమలు చేస్తున్నది. ఉద్యోగుల పనితీరు పునర్వ్యవస్థీకరణ, పరిమితంగా కొత్త ఉద్యోగుల నియామకం చేపట్టాలని డెల్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. పర్సనల్ కంప్యూటర్ డివిజన్ లో సవాళ్లు ఎదురవుతున్నా, ఏడాది పొడవునా క్లయింట్ సొల్యూషన్స్ గ్రూప్ ద్వారా రెవెన్యూ గ్రోత్ ఆశావాహంగా ఉంటుందని భావిస్తున్నది. గత మే నెలలో ఉద్యోగులు 'హైబ్రీడ్', 'రిమోట్' మోడ్ లో పని చేయాలన్న విధానాన్ని తీసుకొచ్చింది. దీనివల్ల రిమోట్' మోడ్ కింద పని చేసే ఉద్యోగులకు కెరీర్‌లో ముందుకు వెళ్లే అవకాశాలు తక్కువ. రిమోట్ వర్కర్లకు ప్రమోషన్లు వర్తించబోవని డెల్ తెలిపింది. హైబ్రీడ్' మోడ్‌లో పని చేసే ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాల్సి ఉంటుంది. రిమోట్ వర్కర్లు ఆఫీస్ బయట ఎక్కడి నుంచైనా విధులు నిర్వర్తించొచ్చు.

# సామాజిక బాధ్యతగా

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవా కార్యక్రమాలు






**హైదరాబాద్ , (నినాదం న్యూస్) :** దేశంలో మొదటి స్వదేశీ బ్యాంక్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ది. 21.12.1911 న స్థాపించబడి ది. 19.07.1969 న జాతీయం చేయబడింది. బ్యాంక్ ఎక్కువగా మెట్రోలు/అర్బన్/సెమీ-అర్బన్ మరియు రూరల్ ఏరియాలలో విస్తరించి ఉన్న శాఖలతో సమాజానికి సేవలు అందిస్తోంది. ప్రజల నుండి డిపాజిట్లను స్వీకరించడం మరియు అవసరమైన వారికి రుణాలు ఇవ్వడం వంటి సాధారణ వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక కార్యకలాపాలను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపడుతుంది. ఈరోజు తమ సామాజిక బాధ్యతగా విజయవాడ బెంజ్ సర్కిల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేందుకు బ్యాంక్ 10 బారికేడ్‌లు మరియు 40 ట్రాఫిక్ లైట్ స్టిక్‌లను పోలీసు శాఖకు అందించింది. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ పి. సతీష్ బాబు అధ్యక్షత వహించగా, విజయవాడ డిప్యూటీ పోలీస్ కమిషనర్ చక్రవర్తి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సతీష్ బాబు మాట్లాడుతూ, బ్యాంక్ ప్రారంభం నుండి సాధించిన విజయాలను తెలియజేశారు. పేదల అభ్యున్నతిలో తమ బ్యాంకు శాఖలు అందిస్తున్న సేవలను వివరించారు. బ్యాంక్ సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తున్నదని తెలిపారు. అవసరంలో ఉన్న వ్యక్తులకు సాయం అందిం చాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. డి.సి.పి చక్రవర్తి మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను ప్రశంసించారు. సామాజిక బాధ్యత పట్ల బ్యాంక్ చూపిన చొరవకు ధన్యవాదాలు తెలిపారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ ఎస్.కె. గోలానీ ధన్యవాదాలు తెలుపడంతో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి. ప్రసాద్, పోలీస్ అసిస్టెంట్ కమిషనర్లు వంశీధర్ గౌడ్, జనార్దన్ మరియు సి.ఐ. రాజేంద్ర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్లు జి.వి. రవీంద్ర, ఉమేంద్ర సింగ్, విక్రాంత్ గౌతమ్, వెంకటేశ్వరరావు మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ మేనేజర్ మనోజ్ కుమార్, మేనేజర్ విద్యా సాగర్ లు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



## ఎన్ఎండీసీకి ఐదు అవార్డులు



**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** మార్చి 22న న్యూఢిల్లీలో జరిగిన గవర్నెన్స్ నౌ 10వ పిఎస్‌యు అవార్డ్స్‌లో భారతదేశంలో అతిపెద్ద ఐరన్ ఓర్ ప్రొడ్యూసర్ అయిన ఎన్ఎండీసీ ఐదు అవార్డులను గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ సంజీవ్ బగాయ్ మరియు జారండ్ పోలీస్ రిటైర్డ్ డీజీపీ నిర్మల్ కౌర్, ఐ.పీ.ఎస్., హాజరయ్యారు. ఎన్.ఎం.డీ.సీ. తరపున ఈడీ సత్యేందర్ రాయ్ అవార్డులను అందుకున్నారు. భారతదేశాన్ని నిజమైన డిజిటల్ దేశంగా మార్చడానికి సంస్థ యొక్క ప్రయత్నాలకు మరియు సంస్థ నిబద్ధతకు ఈ అవార్డులు నిదర్శనంగా నిలిచాయని ఎన్ఎండీసీ తెలిపింది. దూరదృష్టి గల నాయకత్వం మరియు భవిష్యత్ దృక్పథం గల ఎన్ఎండీసీ సిఎండి (అడిషనల్ చార్జి) అమితవ ముఖర్జీ, ఉత్తమ లీడర్‌షిప్ అవార్డుతోనూ, సంస్థ జి.యం. (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) జయ ప్రకాష్, కమ్యూనికేషన్ లీడర్ అవార్డుతో సత్కరించబడ్డారు. సీఎస్ఆర్ కమిట్‌మెంట్, మైనింగ్ ఇన్నోవేషన్ మరియు హెచ్ఆర్ ఎక్సలెన్స్ విభాగాల్లో ప్రసంశలు అందుకుంది. నేషనల్ మైనర్ తన పరివర్తనాత్మక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు, ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ వృద్ధి పట్ల తిరుగులేని నిబద్ధత పట్ల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ఈడీ సత్యేందర్ రాయ్ మాట్లాడుతూ, ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఈ అవార్డ్‌లు ఎన్ఎండీసీ అభివృద్ధిలో తమ కృషి కి గుర్తింపుగా భావిస్తామన్నారు. అదే సమయంలో మరింత అత్యుత్తమ పనితీరును కనబరిచేందుకు ఈ అవార్డులు తమ విశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. ఎన్ఎండీసీలో రికార్డు స్థాయిలో ఉత్పత్తిని పెంచేందుకు, బాధ్యతాయుతమైన మైనింగ్‌ను ప్రోత్సహించడానికి, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామని ఆయన తెలిపారు.

## లెనోవో కొత్త టాబ్లెట్ లెనోవో టాబ్ ఎం11..

ప్రముఖ చైనా టెక్నాలజీ సంస్థ లెనోవో అత్యాధునిక ఫీచర్లతో తన సరికొత్త టాబ్లెట్ లెనోవో టాబ్ ఎం11 ఫోన్ మంగళవారం ఆవిష్కరించింది. గత జనవరిలో జరిగిన కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్)లో తొలుత ఈ టాబ్లెట్ ను ప్రదర్శించింది లెనోవో. మీడియాటెక్ హెలియో జీ88 ఎస్వోసీ ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీ, 15 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 7040 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. రెండు కనెక్టివిటీ వేరియంట్లలో లభ్యం అవుతున్నది లెనోవో టాబ్ ఎం11. వై-ఫై ఆప్షన్ మాత్రమే గల లెనోవో ఎం11 రూ.17.999 , ఎల్టీఈ వేరియంట్ విత్ లెనోవో టాబ్ పెన్ వేరియంట్ రూ.21,999 పలుకుతుంది. లెనోవో ఇండియా వెబ్ సైట్, ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయిస్తారు. ఈ నెల 26 నుంచి అమెజాన్ లోనూ బుక్ చేసుకోవచ్చు. లెనోవో టాబ్ ఎం11 టాబ్లెట్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తో 11-అంగుళాల డబ్ల్యూయూఎక్స్‌జీఏ (1920ఐ1200 పిక్సెల్స్) ఐపీఎస్ ఎల్సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. హెచ్డీ క్వాలిటీ నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ కోసం టీయూవీ రైన్ లాండ్ సర్టిఫికేషన్ ఇస్తారు. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీ కెపాసిటీ గల ఈ టాబ్లెట్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ యూఐ వర్షన్ పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఓఎస్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. డాల్బీ ఆట్మోస్ ఆడియో మద్దతుతో క్వాడ్ స్పీకర్లు ఉంటాయి. లెనోవో టాబ్ పెన్‌తో పోలిస్తే లెనోవో టాబ్ ఎం11 టాబ్లెట్ సౌకర్యవంతంగా ఉంటుంది. 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్ తోపాటు రాయడానికి, డ్రాయింగ్ కోసం డిజిటల్ పెన్స్ ఉంటాయి. యూఎస్బీ టైప్-సీ పోర్ట్ తోపాటు వై-ఫై, బ్లూటూత్ 5.1 కనెక్టివిటీ కలిగి ఉంటుంది. స్టైలస్ ఇన్ పుట్ సదుపాయంతో వస్తున్న ఈ టాబ్లెట్‌లో 'నెబో' యాప్ ఇన్ బిల్ట్ గా ఇవ్వడంతో నోట్స్ రాసుకోవచ్చు. యూజర్ల చేతి రాతను కూడా టెక్స్ గా మార్చేస్తుంది. కఠినమైన మ్యాథ్స్ ఈక్వేషన్ల పరిష్కారానికి మై స్క్రిప్ట్ క్యాలిక్యులేటర్ కూడా ఉంటది.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇస్తామని నమ్మించి మోసం చేశారు

- మార్పు అంటే పచ్చని పొలాలను ఎండబెట్టడమేనా..
- ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలే
- బీఆర్ఎస్ సర్కార్‌లో కరెంటు..సాగునీటి కష్టాల్లేవు
- మాజీ మంత్రి..ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**మంథని, మార్చి 26 (నినాదం న్యూస్)**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని నమ్మించి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం ముత్తారం మండలం సీతంపల్లి, రామకృష్టాపూర్ గ్రామాల్లో ఎండిన పంటలను జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి నాడు నేటి పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంటకు సాగునీరు ఇవ్వలేమని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు ప్రకటిస్తే రైతులు పంటలు సాగు చేసి నష్టపోయే వారు కాదన్నారు. సాగునీరు అందిస్తామని చెప్పడంతో రైతులు పంటలు సాగు చేసుకున్నారని, ఈనాడు సాగునీరు ఇవ్వమంటే ఇవ్వలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఆనాడు రైతుల కష్టాలను ఆలోచించి కాల్వలు తవ్వించి ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి కష్టాలు తీర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత ఏడాది యాసంగి సమయంలో ప్రతి బోరు, ప్రతి చెరువు నిండుగానే ఉన్నాయని, రైతులకు



పుష్కలమైన నీరు అందించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నీళ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మార్పు వస్తుందని గొప్పలు చెప్పారని, మార్పు అంటే పచ్చగా ఉండే పంట పొలాలను ఎండబెట్టడమేనా అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు మాసాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 138మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆత్మహత్యలు లేని తెలంగాణగా తీర్చిదిద్దుకున్న తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఆత్మహత్యలు మొదలయ్యాయని, రైతుల ఆత్మహత్యల కోసమేనా తెలంగాణ సాధించుకున్నామా అని ఆయన ప్రశ్నించారు. సాగునీరు లేక ఎండి పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

**అధైర్యపడవద్దు...అండగా ఉంటాం...**
కరెంటు, సాగునీరు లేక పంటలు ఎండిపోయిన రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. ముత్తారం మండలం సీతంపల్లి, రామకృష్టాపూర్ గ్రామాల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన ఎండిన పంటలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మార్పు అంటే ఇంత గొప్పగా ఉంటుందని ఎవరూ ఊహించలేదన్నారు. పదేళ్ల క్రితం సమైఖ్యాంధ్ర పరిపాలనతో ఎలా ఉండేదో అవే పరిస్థితులు మళ్లీకన్పిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి నాయకులు ఇన్ని కష్టాలు పెట్టకపోయినా స్వరాష్ట్రంలోఉన్న నాయకులు మాత్రం మా ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చి మమ్మల్ని రోడ్లపైకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. ఓ వైపు రాష్ట్రంలో సాగునీరు లేక పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం హోలీ సంబరాల్లో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. రైతులు ఎన్ని కష్టాలు పడ్డా ఈ ప్రభుత్వానికి అవసరం లేదన్నారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను కలిసి ధైర్యం చెప్పాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తాము ఎండిన పంటలను పరిశీలించి ధైర్యం చెబుతున్నామని అన్నారు. ఆయా గ్రామాల్లోని బీఆర్ఎస్ నాయకులు , రైతు నాయకులు ఎండిన పంటను అంచనా వేసి తమకు అందజేయాలని, బీఆర్ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ మెడలు వచ్చి రైతులకు నష్టపరిహారం అందించేలా పోరాటం చేస్తామన్నారు. నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తామని, న్యాయం జరిగేవరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు



**సుల్తానాబాద్, మార్చి 26 (నినాదం న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మడి పేల్లి గ్రామంలో నివాసముంటున్నపేదకుటుంబా నికి చెందిన సూత్రాల అరుణ వీరయ్య కూతురు అమూల్య వివాహానికిఏగోలపుకుమార్ గౌడ్ చా రిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్ బియ్యం పెళ్ళి కూతురు అ మూల్య కు పెళ్ళీ చీర అందజేశారు.అనంతరం ట్రస్టుఅధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లా డుతూ గత 20 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కు టుంబాలకు పలు సేవకార్యక్రమాలు చేస్తున్న అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసెట్టిసాయి గౌడ్,క ట్కూరి మల్లయ్య, గాజుల లక్ష్మీనారీ,సిరిసెట్టి ఐలయ్య గౌడ్,తూడుమల్లేష్,సూత్రాల శ్రీనివాస్ ,ప్రశాంత్,లక్ష్మీ నారాయణ,కల్లెపల్లి రాజుకుమా ర్,మాటూరి ఆజెయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఆర్టీసీ డిఎం



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ మంగళవారం రోజున జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూల మొక్కను బహుకరించారు. అనంతరం ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు అందుతున్న సేవలు మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై చర్చించారు. బస్టాండ్ ఆవరణలో బస్టాండ్ ముందు ట్రాఫిక్ నియంత్రణ కోసం శాంతి భద్రతల కోసం పోలీస్ సిబ్బందిని నియమించాలని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు.కాగా ఎన్నికల అనంతరం పోలీస్ సిబ్బందిని ఆయా ప్రాంతాలలో వీధుల నిర్వహణ కోసం కేటాయిస్తామని ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంట కార్యాలయ సూపరిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తమభూమి తమకు ఇప్పించాలని ఉరితాళ్ళతో బాధితుల నిరసన


**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఆర్ డి ఓ కార్యాలయం ఎదుట ఆకెనపెల్లి గ్రామ శివారులోని 2ఎకరాల 20గుంటలు తమ పట్టా భూమి కబ్జాకు గురైందని బాదితులు తెలిపారు.ఈ సందర్భంగా బాధితులైన జాడి తిరుపతి,అతని కుటుంబ సభ్యులు మాట్లాడుతు కబ్జాదారుల నుండి తమ భూమి తమకు అప్పగించేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని బాదితులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో కబ్జాదారులు కబ్జా చేసిన తమ భూమిని తమకు ఇప్పించాలని,లేని పక్షంలో తమతో తెచ్చుకున్న ఉరి తాళ్ళతో ప్రాణాలు తీసుకోవడానికైనా వెనుకాడేది లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ తాతల నుండి అనాదిగా తమకు సంక్రమించిన భూమిని తమకు తెలియకుండా గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు కొంతమంది కుమ్మక్కై వేరే వారికి పట్టా చేసి తమకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ధరఖాస్తులు అందజేసినప్పటికి తమకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తాము ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం రెవిన్యూ కార్యాలయం చుట్టు ఎన్నో సంవత్సరాలుగా తిరుగుతున్నామని అయినప్పటికీ తమ గోడును పట్టించుకున్న దాఖలాలు



లేవన్నారు.ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమభూమి తమకు అప్పగించి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వేడుకున్నారు.బిఆర్ఎస్ నాయకుడు,సింగిల్ విండో చైర్మన్ బుక్యా రామచందర్ అతని అరుచరులైన బోడ కిషన్,బోడ రవి,బోడ రామచందర్ లు తమ భూములను యదేచ్ఛగా కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం దారుణమని వారు విలపిస్తు తెలిపారు.ఈ విషయమై బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ కు బాదితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ విషయమై పూర్తి విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**మంథని, మార్చి 26 (నినాదం న్యూస్)**



ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించే ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు , సింగరేణి, ఆర్టీసీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు మారుపాక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తనుగుల విజయ్‌కుమార్, ఆర్థిక కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న మంథని నడివీధిలోని గజానన మండలిలో హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ కంటి ఆస్పత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ శిభిరంలో కంటిచూపుపరీక్ష, కంటి నరముల పరీక్ష, లో విజన్ పరీక్షలు, కళ్లజోడు పరీక్ష, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు, గ్లకోమా, రెటీనా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత, సింగరేణి, ఆర్టీసీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే వైద్య పరీక్షలు చేయించుకునే వారు తమ హెల్త్ కార్డులు తీసుకుని రావాలని వారు సూచించారు.

## బాలికల ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, మార్చి 26 (నినాదం న్యూస్)**
ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరికి కరాటే ఎంతో అ వసరం అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు విద్యార్థిని,విద్యార్థులకు సూ చించారు.ఈ మేరకుపెద్దపల్లి జిల్లాఎలిగేడు మం డలం శివపల్లి ఎమ్మె ల్యే నివాసంలో కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఓదెల కస్తూర్బా పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడు తూ విద్యార్థిని,విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరా టే ఎంతో అవసరం అని అన్నారు. అలాగే కరా టే కొంగు పు లో మరిన్ని జాతీయ స్థాయి పథకా లు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భం గా కరాటేలో ప్రతిభను చాటిన విద్యార్థినిలుఎం కీర్తన,జే.సిరి చందన,యశ్విని తోపాటు కస్తూ ర్బా పాఠశాల పి ఈ టి స్వరూప రాణి నీ శాలు వాతో ఘనంగా సన్మానించారు.వీరితో పాటు శిక్ష ణ ఇచ్చిన డ్రాగన్స్ కుంగ్ ఫు అకాడమీ గ్రాండ్ మాస్టర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల శేఖర్ తదితరులు పా ల్గొన్నారు.

## ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీలను సీజ్ చేయాలి

- జిల్లాలో ఇసుక రవాణాపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
పరిమితికి మించిన బరువుతో ఇసుక తరలించే వాహనాలను వెంటనే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణ నియంత్రణ కోసం త్వరలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 26 ఇసుక రీచ్‌లలో ప్రస్తుతం 18 రీచ్ లు నడుస్తున్నాయన్నారు. సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత ఇసుక రవాణాకు అనుమతి లేదని విస్మరిస్తే చర్యలు తీసుకోవాలన్నారు.ఇసుక రీచ్ ల వద్ద అనుమతికి మించి ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు పాటించని, బ్లాక్ లిస్ట్ లో ఉన్న వాహనాలలో ఇసుక తరలింపు పరిశీలించి కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. టీఎస్ఎండిసి కేటాయించిన ఇసుక రీచ్ ల నుంచి నిబంధనల ప్రకారం ఇసుక తరలింపు జరిగేలా పర్యవేక్షణ



ఉండాలని కలెక్టర్ అన్నారు.ఇసుక అక్రమ రవాణాపై వచ్చే ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.స్థానిక అవసరాలకు అవసరమైన మేర ఇసుకను గ్రామస్తులు తీసుకొనేందుకు పంచాయతీ కార్యదర్శి అనుమతిస్తారని తెలిపారు. స్థానిక అవసరాలకు, ప్రభుత్వ పనులకు ఇసుక కేటాయింపు తర్వాత మిగిలిన ఇసుక రీచ్ లను టిఎస్ఎండిసి కేటాయించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో జరిగే ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దారుల పర్యవేక్షణలో తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య,డిపిఓ. ఆశాలత, మైనింగ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపార నిర్వహణపై అవగాహన సదస్సు


**సిర్పూర్, మార్చి 26 (నినాదం న్యూస్)**



సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్థానిక సిర్పూర్ పేపర్ మిల్ ఆధ్వర్యంలో భారతీయ యువశక్తి ట్రస్ట్ వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విద్యార్థులకు, ఇటీవల వివిధ వ్యాపారాలు ప్రారంభించి రాణిస్తున్న స్థానిక యువతకు వ్యాపార నిర్వహణపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మినరసింహం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సదస్సులు భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపార వేత్తలుగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన తరువాత స్వయంగా ఉపాధి పొందడానికి భారతీయ యువ శక్తి ట్రస్ట్ వారికి కావలసిన వనరులను సమకూర్చడంలో ఎంతగానో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఒక పరిశ్రమ లేదా వ్యాపారం ప్రారంభించడానికి ఈ ట్రస్ట్ తరపున ప్రణాళిక సిద్ధం చేయడంతో పాటు బ్యాంకుల ద్వారా ఋణాలను అందించేందుకు తగిన కృషి చేస్తుందని వివరించారు. అనంతరం ఇటీవల కొత్తగా వివిధ వ్యాపారాలు ప్రారంభించిన వారు వారి అనుభవాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ యువశక్తి ట్రస్ట్ ప్రతినిధులు కునాల్, శంకర్, కామర్స్ సీనియర్ అధ్యాపకులు రాజు పాల్గొన్నారు.

## తొలి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు, రామగుండంలో 260, మంథనిలో 160, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ధర్మారం మండలానికి సంబంధించి 53 పోలింగ్ కేంద్రాలు కలిపి 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందన్నారు. కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది



కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 916 మంది ప్రిసైడింగ్ అధికారులు, 916 మంది సహాయక ప్రిసైడింగ్ అధికారులు, 1832 మంది ఓపిఓలకు సంబంధించి పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్ లైన్ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఈడిఎం. కవిత, ఏఎస్ఓ.అజీమ్, నెట్వర్కింగ్ ఇంజనీరింగ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫిట్ కమిటీ పరిచయ కార్యక్రమం

**రామగిరి, మార్చి 26 (నినాదం న్యూస్)**



రామగిరి మండలం లోని రామగుండం 3 రీజియన్ ఓసిపి2లో ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఫిట్ కమిటీ ని అధికారులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి అధికారులకు నూతన ఫిట్ సెక్రటరీ కే.ఎన్. చారీ,రామిండ్ల మనోహర్ ను మరియు నూతన ఫిట్ కమిటీ ని ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ కు ,ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు ఓసిపి2 మేనేజర్ రామ రావు ,సేఫ్టీ అధికారి అసిఫ్ లకు పరిచయం చేయడం జరిగింది. అనంతరం కోట రవీందర్ మాట్లాడుతూ ఓసిపి2 ఫిట్ కమిటీ ఎల్లప్పుడూ కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేస్తూ కార్మికులకు అన్ని విధాలుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని కొత్త కమిటీకి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేందర్ మాట్లాడుతూ మీరు కార్మికులకు అధికారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మన మైన్ నుఅన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్లాలని ఆయన మాట్లాడుతూ కొత్త కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమం లో రామగుండం 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి , బ్రాంచ్ సెక్రటరీలు సత్రం సమ్మయ్య, సందల కుమారస్వామి, ఫిట్ సెక్రటరీలు కే ఎన్. చారీ, రామిండ్ల మనోహర్ ,బుద్ధ సదానందము,ఎలంకి రామారావు,మండల రమేష్, ఒడేటి చంద్రశేఖర్, దుండె రాజేందర్, బత్తుల రమేష్, వెంకటేశ్వర్లు,ఉయ్యాల కుమారస్వామి, రాళ్ల బండి రవీందర్, మడ్డి రాజకుమార్, నరేష్, కనకయ్య, నికేష్ రెడ్డి, పోరెనెల తిరుపతిరెడ్డి, బండ సమ్మయ్య, అబ్దుల్ ఖాసిం, చందన, శాంతి ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులోనే పోలీసులు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అల్లర్లు, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆసిఫాబాద్ డిఎస్పి, సదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం రోజునసిర్పూర్( యు) మండలం కాకడబుడ్డి, పవార్ గూడా, పంగిడి మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో ఉదయం ఏడుగంటలకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని యువత,ప్రజలు మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులు కావద్దన్నారు. వారికి సహకరించి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో కొనసాగేల అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఎన్నికలకు ముందు, ఎన్నికల రోజు కానీ ఎన్నికల తర్వాత గానీ ఎలాంటి గ్రూప్ తగాదాలు పెట్టుకోవద్దని అన్నారు.అందరూ ఎన్నికలలో వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అలాగే గిరిజనులు నివసించే అటవీప్రాంత గ్రామాలలో మావోయిస్టులు సంచరించే అవకాశం ఉన్నదని,కాలం చెల్లిన సిద్ధాంతాలకు ఆకర్షితులు కావద్దని అన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకరిస్తామని తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వానికి తెలిపి పరిష్కరించడానికి ప్రయత్నిస్తామన్నారు. అపరిచితులు ఎవరైనా గిరిజన ప్రాంతాలలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత ఉన్నత చదువులు అభ్యసించి జీవితంలో ఎదగాలన్నారు. వారికి అవసరమైన తోడ్పాటును అందిస్తామన్నారు. అటవీ ప్రాంతాలలో గంజాయి పండించిన సరఫరా చేసిన అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్ట పరంగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలు గంజాయి సరఫరా చేసిన పండించిన అటువంటివారి వివరాలను



పోలీసులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సిఐ అంజయ్య, ఎస్.ఐ మాధవ్, సి.ఆర్.పి.ఎఫ్. అసిస్టెంట్ కామాండెంట్ రాకేష్ కుమార్, సి. ఆర్. పి. ఎఫ్ దళాలు పాల్గొన్నారు.

